



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 315 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 21 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 315 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 21 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## రాజకీయాలు మా ఇంట్లోకి రావు...
## ఆఫీసులో పర్సనల్ మ్యాటర్స్ రావు

- ఇండియా టుడే పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నారా లోకేశ్
- ఆసక్తికర విషయాలు పంచుకున్న మంత్రి
- ఐదేళ్లు కుటుంబ వ్యాపారంలో పనిచేసిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి




పెన్ పవర్ డెస్క్‌:ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ 'ఇండియా టుడే' పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర అంశాలు పంచుకున్నారు., ఇంట్లో, ఆఫీస్‌లో తన తండ్రి చంద్రబాబును ఎలా పిలుస్తారనే విషయంపై స్పందించారు. "కింద ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా బాస్. పై ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా నాన్న. రాజకీయాలు ఇంట్లోకి రావు, ఆఫీస్‌లోకి పర్సనల్ మేటర్స్ రావు. అవి మేము గీసుకున్న కచ్చితమైన హద్దులు. ఇంట్లో ఉన్నప్పుడు ఆయనను నాన్నా అని పిలుస్తాను. తన కెరీర్ లో తల్లి నారా భువనేశ్వరి పాత్రను కూడా ప్రస్తావించారు. "మా అమ్మ నా పట్ల చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించింది. నా ఎదుగుదల కోసం అన్ని రకాలుగా త్యాగం చేసింది. నా చదువు, కెరీర్ మరియు ఇతర అంశాల్లో నాకు మార్గదర్శనం చేసింది" అని వివరించారు. ఇక తమ కుటుంబ వ్యాపారంలో ఐదు సంవత్సరాలు పనిచేసిన తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానని లోకేశ్ చెప్పారు. అప్పటినుంచి ఫుల్ టైమ్ రాజకీయవేత్తగా కొనసాగుతున్నానని తెలిపారు.

**చంద్రబాబు అరెస్టయినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నా**

అసెంబ్లీ ఎన్నికలకు ముందుకు చంద్రబాబును అరెస్టుచేసి రాజమండ్రి జైల్లో పెట్టినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఓ టీవీ ఛానెల్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరెప్పుడైనా కన్నీళ్లు పెట్టుకున్నారా? అని రిపోర్టర్ ప్రశ్నించగా.. చంద్రబాబు అరెస్టయిన రోజు కన్నీళ్లు వచ్చేశాయి. రాజమండ్రి జైల్లో చూసి గుండె తరుక్కుపోయింది అని లోకేశ్ వివరించారు.

## రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ
- ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారుల సూచన



పెన్ పవర్ డెస్క్‌:రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ–కామ్చాట్కా

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కాం: మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

- ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిన సిట్
- నిన్న కోర్టులో హాజరు



పెన్ పవర్ డెస్క్‌:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. కోర్టులో మిథున్ రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించగా,

వివరాలు 2లో..

## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు



- అంబటికి నోటీసులు ఇచ్చిన సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు
- జగన్ రెంటపాళ్ల పర్యటన సమయంలో నిబంధనలు ఉల్లంఘించారని అంబటిపై కేసు
- నేడు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్‌:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బిగ్ షాక్ తగిలింది. సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్

వివరాలు 2లో..

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి... ఇప్పుడు కక్షసాధింపు అంటారా?

- ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు
- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్
- కక్ష సాధింపు చర్య అంటూ వైసీపీ నేతల ఆగ్రహం
- జగన్ పై మండిపడిన మంత్రి అనగాని



పెన్ పవర్ డెస్క్‌:మద్యం కుంభకోణంలో భారీ దోపిడీకి పాల్పడ్డారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, ఇప్పుడు అరెస్ట్ చేస్తే కక్ష

వివరాలు 2లో..

## అంబర్ పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్‌:అంబర్‌పేటలోని శ్రీ మహాకాళి ఆలయంలో జరుగుతున్న బోనాల జాతర సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవం శాంతియుతంగా, భక్తిభావంతో జరగాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆయన ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో పాటు దేవస్థాన సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు. కిషన్ రెడ్డి ఇవాళ మల్లేపల్లి కట్ట మైసమ్మ ఆలయం, కాచిగూడ నింబోలి అడ్డ మహంకాళి ఆలయం, హిమాయత్ నగర్ విఠలవాడి ముత్యాలమ్మ మహంకాళి ఆలయం,

వివరాలు 2లో..

## భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు
- అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి
- సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ




పెన్ పవర్ డెస్క్‌:భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి (ICMR), భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (RMRCBB), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (NIMR) మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ (DBT-NII) సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ–క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం

వివరాలు 2లో..

## అవసరమైతే ముద్రగడను జగన్ ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు

- అస్వస్థతకు గురైన వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం
- కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స
- పరామర్శించిన కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి
- ముద్రగడ తనయుడితో జగన్ ఫోన్ లో మాట్లాడారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్‌:వైసీపీ నేత, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురికావడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కాకినాడ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడను పరామర్శించారు. ఆసుపత్రిలో ఉంటూ తండ్రి బాగోగులు చూసుకుంటున్న

వివరాలు 2లో..

## నేటీ నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు
- మొత్తం 21 సెషన్ల పాటు సమావేశాలు
- పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ఎన్డీయే సర్కారు



పెన్ పవర్ డెస్క్‌:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 (సోమవారం) నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. మొత్తం 21 సెషన్లు జరగనుండగా, ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్ మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరామం ఉంటుంది.

వివరాలు 2లో..

## విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం


- జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- పాశ్చాత్యదేశాల మీడియాలో ఇష్టం వచ్చినట్టు కథనాలు ఇస్తున్నారన్న రామ్మోహన్ నాయుడు
- తుది నివేదిక వచ్చేవరకు ఓపిక పట్టాలని హితవు



పెన్ పవర్ డెస్క్‌:ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు గురించి పాశ్చాత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీని ఇస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై తుది నివేదిక వెలువడే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనపై భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) నిర్వహిస్తున్న దర్యాప్తులో బ్లాక్ బాక్స్

వివరాలు 2లో..

## జగన్ తో క్లోజ్ గా ఉంటున్నాడనే మిథున్ ను జైలుకు పంపారు



పెన్ పవర్ డెస్క్‌:ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు నిన్న తన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం పట్ల వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. జగన్ తో సన్నిహితంగా ఉంటున్నాడనే మిథున్ రెడ్డిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ కలిసి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "జిల్లాలో మా కుటుంబానికి ఉన్న పట్టు చూసి చంద్రబాబు తట్టుకోలేక ఇలా విద్వేషం

వివరాలు 2లో..

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- తీవ్రస్థాయిలో స్పందించిన పెద్దిరెడ్డి
- చంద్రబాబు ఫలితం అనుభవిస్తాడని హెచ్చరిక

## ఎడిటర్ వ్యూ

# జైలు పిలుస్తోంది.

**వరసబెట్టి జగన్ కోటరీ ఖాళీ అవుతుందా? కటకటాల వెనక్కు తప్పదా?**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అంత్యంత సన్నిహితులుగా ఉన్నవారంతా జైలు ఊచలు లెక్కపెట్టేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. గత ఐదేళ్లలో జగన్ కు అనుకూలంగా ఉన్న అనేక మందిని ఇప్పటికే జైలుకు పంపారు. మద్యం స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి తో పాటు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తాజాగా మిధున్ రెడ్డి కూడా అరెస్ట్ అయ్యారు. అంటే జగన్ కు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన వారు ఇదే కేసులో జైలులో ఉన్నట్లయింది. జగన్ కు అత్యంత ఆప్తులుగా గత ఐదేళ్లలో వ్యవహరించిన వారందరూ వరసగా జైలుకు వెళుతున్నారు.

**అటవీ భూముల కేసు...**

కేవలం మద్యం కేసు మాత్రమే కాదు.. అనేక కేసులు వరసగా వైసీపీ నేతలను చుట్టుముట్టేటట్లు కనిపిస్తున్నాయి. తర్వాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై అరెస్ట్ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొలి నుంచి వైరంతో ఉన్నవాళ్లే. కళాశాలలో చదివే నాటి నుంచి వీరి మధ్య వైరం ఉందంటారు. అదే వైరం రాజకీయాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. ఇక మద్యం స్కామ్ కేసులో కాకుంటే మరొక కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

**ఐదేళ్ల కాలంలో...**

మరొకవైపు గత ఐదేళ్ల కాలంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ ఆరోపించిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా కేసులు వదిలిపెట్టవన్నది వాస్తవం. ఆయనపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా కటకటాలు లెక్కపెట్టిస్తారన్న టాక్ బలంగా వినపడుతుంది. ఐదేళ్ల పాటు తమ పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు బనాయించడంలోనూ, పోలీసు అధికారులకు డైరెక్షన్ ఇవ్వడంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సోషల్ మీడియాలోనూ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఈ ఏడాదిలోనే ఈ కేసులన్నీ పూర్తిచేసి కీలమైన నేతలను అరెస్ట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- మొదటి పేజి తరువాయి

నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి...

# ఇప్పుడు కక్షసాధింపు అంటారా?

- మొదటి పేజి తరువాయి

సాధింపు చర్యలంటారా? అని మండిపడ్డారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని సిట్ అధికారులు విచారణ చేస్తూ నిందితులను ఒక్కొక్కరినీ అరెస్టు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కుంభకోణంలో ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా... కక్షసాధింపు అనడం సరికాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని వైసీపీ అధినేత జగన్‌పైనా విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో నిందితుల ఆస్తుల జప్తుకు విజయవాడ కోర్టు ఇటీవల అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, రూ.32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆగస్టు 1లోపు నిందితులకు నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని మంత్రి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

## అంబర్ పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

మల్లేపల్లి ఎల్లమ్మ గుడి, కార్వాన్ లోని దర్బార్ మైసమ్మ తల్లి ఆలయం, మెహిదీపట్నం కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. షేక్ పేట, ఇంద్రా నగర్, రహమత్ నగర్, యూసుఫ్ గూడ, బేగంపేట, చిలకలగూడ, బుద్ధ నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల జాతర హైదరాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు, ఇది భక్తులను ఆకర్షిస్తూ సాంప్రదాయ వైభవంతో జరుగుతోంది.

## భారత్ మరో కీలక ఘనత...

# మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- మొదటి పేజి తరువాయి

తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్-ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది.

'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

## ఏపీ లిక్కర్ స్కాం:

# మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

- మొదటి పేజి తరువాయి

సిట్ తరఫున కోటేశ్వరరావు వాదనలు వినిపించారు. తాము కస్టడీకి కోరుతున్నం దున మిథున్ రెడ్డిని గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ కు పంపాలని సిట్ కోరగా, మిథున్ రెడ్డి ఓ ఎంపీ అని, ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని, ఆయనకు నెల్లూరు జిల్లా జైలులో ప్రత్యేక బ్యారక్ కేటాయించాలని న్యాయవాది నాగార్జునరెడ్డి కోరారు. పైగా మిథున్ రెడ్డి పార్లమెంటులో ప్యానెల్ స్పీకర్ గా చేశారని, ఆయన అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు సమాచారం ఇవ్వాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారుల్లో ఒకరని, లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించారని సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేసిన సిట్, మిథున్‌రెడ్డితో సహా మొత్తం 40 మంది ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు 3,200 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసును సృష్టించారని, వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే, సిట్ మాత్రం ఈ కేసులో గట్టి ఆధారాలు సేకరించినట్లు పేర్కొంది.

## అవసరమైతే ముద్రగడను జగన్

# ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు

- మొదటి పేజి తరువాయి

ముద్రగడ కుమారుడు గిరితో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని వెల్లడించారు. జగన్... ముద్రగడ కుమారుడు గిరితో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా, మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా సరే ఎయిర్ లిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉండాలని జగన్ ఆదేశించారని జగ్గిరెడ్డి పేర్కొన్నారు.

## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు

- మొదటి పేజి తరువాయి

జగన్ గత నెల 18న పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సమయంలో అంబటి రాంబాబు నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఈ నెల 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో తెలిపారు. ఇక, గతంలో కూడా సత్తెనపల్లి పట్టణ పీఎస్‌లో అంబటిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా సత్తెనపల్లి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు ఫైల్ అయింది. ఈ కేసులో మాజీ మంత్రి విడదల రజనీతో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో సహా జిల్లా నేతలు ఉన్నారు. ఇలా మొత్తం 118 మందిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. ఇప్పటికే పలువురిని విచారించారు.

## జగన్ తో క్లోజ్ గా ఉంటున్నాడనే మిథున్ ను జైలుకు పంపారు

- మొదటి పేజి తరువాయి

ప్రదర్శిస్తున్నారు. చంద్రబాబు తప్పక ఫలితం అనుభవిస్తారు. ఇలాంటి నియంతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. గతంలోనూ, ఎయిర్ పోర్ట్ మేనేజర్ ను కొట్టాడని మిథున్ పై కేసు పెట్టారు. ఆ తర్వాత అది తప్పుడు కేసు అని తేలింది. మదనపల్లె ఫైల్స్ అన్నారు... అది ఏమీ తేల్చలేకపోయారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములు ఆక్రమించాం అన్నారు... ఇప్పుడు లిక్కర్ స్కాంలో పాత్ర ఉందంటూ అరెస్ట్ చేశారు. ఇందులోనూ మిథున్ కడిగిన ముత్యంలా బయటికి వస్తాడు. మిథున్ తప్పుచేయలేదు కాబట్టి బయపడాల్సిన పనిలేదు" అని అన్నారు.

## విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు మంత్రి నాయుడు ఏఏఐబీని ప్రశంసించారు. "గతంలో బ్లాక్ బాక్స్ దెబ్బతిన్న సందర్భాల్లో డేటాను పొందేందుకు విదేశాలకు పంపేవారు. కానీ ఈసారి ఏఏఐబీ భారతదేశంలోనే దీన్ని సాధించడం గొప్ప విజయం" అని ఆయన అన్నారు. ప్రాథమిక నివేదిక కూడా సిద్ధమైందని, అయితే తుది నివేదిక వచ్చే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల మీడియా, ముఖ్యంగా వాల్ స్ట్రీట్ జర్నల్ మరియు రాయిటర్స్ వంటి సంస్థలు, పైలట్లపై నిందలు వేస్తూ, ఆధారాలు లేని కథనాలను ప్రచురిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. "ఏఏఐబీ అందరినీ, ముఖ్యంగా విదేశీ మీడియా సంస్థలను, వాటి స్వప్రయోజనాల కోసం ఇలాంటి కథనాలు ప్రచురించకుండా ఉండాలని కోరింది" అని ఆయన చెప్పారు. అమెరికా జాతీయ రవాణా భద్రతా మండలి (ఎన్టీఎస్బీ) చైర్‌పర్సన్ జెన్నిఫర్ హొమెండీ కూడా ఈ కథనాలను అకాల, ఊహాగానాలతో కూడినవిగా విమర్శించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని,

ఎన్టీఎస్బీ భారత దర్యాప్తు సంస్థకు సహకరిస్తుందని ఆమె తెలిపారు. ఏఏఐబీ జూలై 17న జారీ చేసిన ఒక ప్రకటనలో, కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు ధృవీకరించని కవరేజీని ఇస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాను ఓపికగా ఉండాలని, తుది నివేదిక కోసం వేచి ఉండాలని కోరారు. "అందరూ జాగ్రత్తగా ఉండాలి. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఊహాగానాలు చేయడం సరికాదు" అని ఆయన అన్నారు.

## జగన్ మద్యం మాఫియా రాష్ట్రంలో కోటి పేద కుటుంబాలను నాశనం చేసింది: మాణికం ఠాగూర్



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మద్యం మాఫియా ఆంధ్రప్రదేశ్‌లో ఒక కోటి పేద కుటుంబాలను నాశనం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఏపీ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ ఆరోపించారు. ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. విశ్వసనీయ మద్యం బ్రాండ్ల స్థానంలో తక్కువ గ్రేడ్, హానికరమైనవి వచ్చాయని, నాసిరకం మద్యంతో రూ. 3,200 కోట్లు కొల్లగొట్టారని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. "విశ్వసనీయ మద్యం బ్రాండ్ల స్థానంలో తక్కువ గ్రేడ్, హానికరమైనవి వచ్చాయి. నాసిరకం మద్యంతో రూ. 3,200 కోట్లు కొల్లగొట్టారు. మిథున్ రెడ్డి కేవలం బంటు. నిజమైన సూత్రధారులు మిస్టర్ అండ్ మిసెస్ జగన్. ఇది యాదృచ్ఛికంగా జరిగిన స్కామ్ కాదు. ఇది జగన్ శాస్త్రీయ అవినీతి ద్వారా బాగా ప్రణాళిక చేయబడిన, టాప్-డౌన్ ఆపరేషన్. నకిలీ సంస్థలు సృష్టించబడ్డాయి. దోపిడీని చట్టబద్ధం చేయడానికి పాలసీ తిరిగి వ్రాయబడింది.

2020%-%2024 మధ్య కనీసం రూ. 3,200 కోట్లు మళ్లించబడ్డాయని సిట్ నివేదికలు చెబుతున్నాయి. ఇందులో ఒక భాగం 2024 ఎన్నికల ప్రచారంలోకి పంపిణీ అయింది. నగదు, మద్యం ఉచిత వస్తువులుగా నియోజకవర్గాలలో పంపిణీ చేయబడ్డాయి. ఓటు కొనుగోలు, బూత్ నిర్వహణ కోసం ఉపయోగించబడింది" అని మాణికం ఠాగూర్ తన పోస్టులో రాసుకొచ్చారు.

# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ వర్షాకాల సమావేశాల్లో... ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లుల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు, భూ-సంపద స్థలాలు, భూపరిరక్షణ మరియు నిర్వహణ బిల్లు, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లు, భారతీయ నిర్వహణ సంస్థల (సవరణ) బిల్లు, మరియు పన్ను చట్టాల (సవరణ) బిల్లు ఉన్నాయి.

అలాగే, ఆదాయపు పన్ను బిల్లు 2025ని కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లును ఫిబ్రవరిలో సెలెక్ట్ కమిటీకి పంపించారు. బుధవారం ఈ కమిటీ తన నివేదికను స్వీకరించింది. దీనిని సోమవారం లోక్‌సభలో దీనిని సమర్పించే అవకాశం ఉంది. ఇంకా, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి మరియు రాష్ట్ర డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌ను ఆమోదించడానికి పార్లమెంట్ అనుమతిని కోరనుంది. గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య సర్దుబాటు బిల్లు 2024, వ్యాపార నౌకాయాన బిల్లు 2024, మరియు భారతీయ ఓడరేవుల బిల్లు 2025 వంటి బిల్లులు కూడా లోక్‌సభలో ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్‌తో సహా ప్రతిపక్షాల మధ్య వాడీవేడిగా సాగనుంది. బీహార్‌లో ఎన్నికల జాబితాల వివాదం, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వాదనలు ఈ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా ఉండనున్నాయి.

## అరెస్టులు, చెరసాలలు
# జగనన్న సైన్యాన్ని ఆపలేరు

యంపి మీదున్ రెడ్డి అరెస్ట్ అక్రమం, దుర్మార్గం

మచ్చ లేని నాయకుడిపై కుట్ర

బలమైన నాయకులను దిగ్బంధం చేయడమే చంద్రబాబు రెడ్బ్రిక్ రాజ్యాంగం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 21**

ప్రశ్నించే గొంతుకను నొక్కడం, ప్రజల పక్షాన పోరాడే వాడిని అనగా తొక్కడం, బలమైన వైస్సార్సీపీ నాయకులను అరెస్టులు చేయడం చంద్రబాబు రెడ్బ్రూక్ రాజ్యాంగమని, అరెస్టులు, చెరసాలలు జగనన్న సైన్యాన్ని ఆపలేరని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయం లో ఆయన మాట్లాడారు, అక్రమమద్యం కేసు అంటు అవినీతి మరక తగిలించి కక్ష పూరితంగా కేసులు పెట్టడం వారి కుట్ర బుద్ధికే వదిలేస్తున్నామని, చిత్తూరు జిల్లాలో మీదున్ రెడ్డి బలాన్ని తట్టుకోలేక నీచ రాజకీయానికి పాల్పడటం హేయమని అన్నారు.పార్లమెంట్ సభ్యులు మిదున్ రెడ్డిని అక్రమంగా, అన్యాయంగా, కడుపుమంటతో అరెస్ట్ చేయించాడని, 175నియోజకవర్గాల్లో ఉన్న వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడమే పరిపాలన అనుకుంటున్నాడని విమర్శించారు. వైసీపీ నాయకులను తప్పుడు కేసులతో జైళ్ళకు పంపకపోతే రాష్ట్రంలో ఎత్తుగడలు సాగవని దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నాడని వైస్సార్సీపీ ఖండిస్తుందని అన్నారు. మిదున్ రెడ్డి కుటుంబానికి అక్రమ సొమ్ము తీసుకోవలిసిన అవసరంలేదని, వారిది ఉన్నతస్థాయి అని చంద్రబాబు రాజకీయాలలో ఏ బి సి డి లు నేర్చుకునే సమయంలోనే చిత్తూరు జిల్లాలో అత్యత్తమస్థాయిలో వుండటం వారు చేసుకున్న పాపమా అని అన్నారు. మంత్రివర్గంలో, పార్లమెంట్ లో వారిదైనా ముద్ర వేసుకున్న పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష సాధింపు కడుపుమంటతో జరిగాయని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వమే వ్యాపారం చేస్తే, ప్రభుత్వం ఆధ్వర్యంలో షాపులు నిర్వహిస్తే ఎలా అక్రమాలు జరుగుతాయని, జరగని అక్రమాలు జరిగినట్లుగా చంద్రబాబు కుట్ర రచన చేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నీతిమాలిన వ్యవహారం మద్యంలో ఎలా జరుగుతుందో, అక్రమంగా బెల్ట్ షాపులు పెట్టి, అనుమతి లేకుండా పర్మిట్ రూంలను నిర్వహించడం అందరికి తెలుసనీ అన్నారు.మద్యం కుంబకోణంతో, గంజాయి, మాధక ద్రావ్యాలతో ఆంధ్రప్రదేశ్ నేరంధ్రప్రదేశ్ గా మారిపోయిందని చంద్రబాబు చేస్తున్నా కుటిల రాజకీయాలను, ప్రజలు నిలాదియాలనీ అన్నారు. సత్తువలేని పార్టీని నడిపించడానికి, పాలన తెలియని కొడుకును రాజకీయంగా పెంచడానికి దుర్మార్గమైన రాజకీయాలు చంద్రబాబు చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి,సర్పంచులు తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, రామావత్ అరుణబాయ్, నాయకులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

## భక్తిశ్రద్ధలతో
# శ్రీ నారాయణస్వామికి పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థాన లో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి అభిషేక విగ్రహానికి ఆదివారం గోపూజ, అభిషేకం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలకు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్
# అమల్లో ముందున్నాం

తల్లికి వందనం అమలు చేసాం-దీపం 2 ఇచ్చాం

ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

ఎమ్మెల్యే ముత్తుములకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు గిద్దలూరు శాసనసభలో ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండలం, ఆకవీడు గ్రామంలో అశోక్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారికీ గ్రామ మహిళలు మంగళ హారతులతో పులా వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి వివరించి వారికి కరపత్రాలను అందజేశారు మహిళలు అవ్వ తాతలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు వైసీపీ పాలకులు గ్రామాలలో అభివృద్ధి చేయకుండా పంచాయతీ నిధులను కూడా కొల్లగొట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తూ, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుందన్నారు. ఇచ్చిన మాటమేరకు తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ 15/- వేల చొప్పున తల్లుల ఖాతా లో జమ చేయటం జరిగిందని, దీపం - 2 ను అమలుచేసి 3 సిలెండర్ ఇవ్వటం చేశామని, పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం ,అభివృద్ధి లక్ష్యం గా పని చేస్తుందని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, సూర ఆదినారాయణ రెడ్డి, గువ్వల పిచ్చయ్య, స్థానిక నాయకులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కందుకూరు అభివృద్ధికి
# సేవకుడిగా పని చేస్తా

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన

సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తను ఒక సేవకుడిగా పని చేస్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పట్టణంలోని 27వ వార్డు విప్పగుంట రోడ్డులోని వినాయక స్వామి విగ్రహం వద్ద జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి వార్డు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకోవటానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలకు తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా, పెన్షన్ వస్తుంటే ఎంత వస్తుంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు ప్రజలు పనిచేసే వారికే పట్టం కట్టారని ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారని రాబోయే రోజుల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణంలో రోడ్లు వెడల్పు డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినచో వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా పోయిందని రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే జే టాక్స్ కట్టలేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయాయని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు శివ సూర్య, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, మేడా మల్లికార్జున, తలమంచి బ్రహ్మయ్య, సవిడిబోయిన కృష్ణ, కొత్తకోట మహేష్, కొత్తకోట మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, తన్నీరు సుధాకర్, పాకల మాల్యాద్రి, గొర్రెపాటి రోశయ్య, దామా రాంబాబు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, రూబీ ఘట్టమనేని సుబ్బారావు, చుండూరి శ్రీను, పీలా శ్రీను, పొన్నగంటి వెంకటరావు, షేక్ రూబీ, ముప్పవరపు వేణు, యర్రా ముసలయ్య, గుమ్మ శివ, తిరువల్లూరి హరి, దాసరి ప్రమోద్, సుదర్శి శ్యామ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నారకొండ నారాయణస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

మండలంలోని రెడ్డి గారి కొత్తపల్లి సమీపంలోని నారకొండలో వెలిసిన ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం స్వామివారి ఆరాధన మహోత్సవ కార్యక్రమంను పూజారి రోశిరెడ్డి (శాంతానంద స్వామి ) మరియు పి.సి.తిరుపాలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయంను ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారిని పట్టు వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి విగ్రహానికి పంచామృతాభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి స్వామివారికి మేళ తాళాలు నడుమ మంత్రోచ్ఛారణలతో వివిధ హెూమ పూజలు, కలశ స్థాపన కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు పూజారుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి పూలు సమర్పించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మేళతాళాల నడుమ పాశం పెద్దక్క ఆధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా అంకమ్మ తల్లి భజన బృందం వారిచే కులుకు భజన, బెంగళూరు వారిచే భరతనాట్యం, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ఆవరణలో మండలంలోని జినుగువారిపల్లి గ్రామమునకు చెందిన జిలకర నారాయణ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రాంగణమంతా భక్త జనసందడితో నిండిపోయింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిలకర నారాయణ కుటుంబ సభ్యులు, సిఎస్పురం సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతి, చావా చంద్రశేఖర్,పులి రామిరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, మధుసూదన్ (కండక్టర్) రిటైర్డ్ టీచర్ నరసయ్య, లక్ష్మీదేవి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ప్రముఖ న్యాయవాది రాంబాబు మృతి



**పొదిలి, పెన్ పవర్, జూలై 20**

వదిలి పట్టణంలోని ప్రముఖ న్యాయవాది మాతంగి రాంబాబు మరణించారు ఆయన పట్టణంలోని తన నివాస గృహంలో శనివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయారు అకాలంగా మరణించిన న్యాయవాది రాంబాబు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదిగా ప్రవేటు ప్రాక్టీసు చేస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రాంబాబు పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు అలాగే రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## పొదిలిలో గోరక్ష సేవా సంఘం సేవలు ఎంతో ప్రశంసనీయం

**ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్ స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్, జూలై 20**

పొదిలిలోని శ్రీకృష్ణ ఓ సంరక్షణ సేవా సంఘం చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు ఆదివారం నాడు పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి గో సంరక్షణ సేవా సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ మూగజీవాలైన గోమాతలను అన్ని విధాల ఆదుకోవడం ఎంతైనా శ్రేయస్కరమన్నారు ఇటువంటి చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోరక్షణ సేవా సంఘం నాయకులకు ఆయన ప్రత్యేకంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారథి, బిజెపి నాయకులు ఆకుపాటి లక్ష్మణ, అప్పల సత్యనారాయణ, తోపాటు పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ఎన్నిక



**పొదిలి, పెన్ పవర్, జూలై 20**

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది ఆదివారం నాడు పొదిలిలోని ఆ సంస్థ కార్యాలయంలో సభ్యులు సమావేశం జరిపి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గా కాటూరి వెంకట నారాయణ బాబు, అధ్యక్షులుగా వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా షేక్ రసూల్ మహమ్మద్, కోశాధికారిగా అప్పల వెంకట సత్యం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆ సంస్థకు చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజ సేవే ధ్యేయంగా స్వచ్ఛంద సేవా సంస్థ పనిచేస్తుందని చెప్పారు నూతనంగా ఎన్నికైన సభ్యులు కూడా సమాజాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నారకొండ నారాయణస్వామి పూజల్లో టిడిపినేత వెంకటేశ్వర్లు



**సిఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

ఆదివారం మండలంలోని నారకొండ ధ్యాననారాయణస్వామి ఆరాధన సంధర్భంగా పామూరు మండలం ఇనిమెర్ల పంచాయతీ ప్రముఖులు, గ్రామటిడిపి అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు దంపతులు కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం నిర్వాహకులు అర్చకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ సోదరులు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరు ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం కమిటీ మరియు నియోజకవర్గంలోని మసీదుల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు.. పెండింగ్ లో ఉన్న ఇమామ్ మౌజన్ల సమస్యలను పరిష్కారం చేయాలని, అలాగే నూతనంగా వేతనాల కొరకు దరఖాస్తులు చేసుకున్న ఇమామ్ మౌజనులకు వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతనాలను మంజూరు చేయించాలని వినతి పత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇమామ్, మౌజామ్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా, ముస్లిం మైనారిటీ నాయకులు రఫీ షబ్బీర్ ఖాసీం మహబూఖాన్ దాదా పీర్ ఇబ్రహీం గఫార్ గోల్కొండ చాంద్ బాషా నూరుల్లా నాగూర్ దస్తగిరి పేరయ్య మోదిన్ మరియు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం





**పొదిలి, పెన్ పవర్, జూలై 20**

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో పేద వర్గాలకు మెరుగైన వైద్యం లభిస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి చెప్పారు ఆదివారం నాడు ఆమె పొదిలి మండలంలోని కుంచేపల్లి, ఈగల పాడు, గురుగుపాడు, అన్నవరం, వేలూరు గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి వసంత లక్ష్మి మాట్లాడుతూ పేద వర్గాలు కార్పొరేట్ వైద్య సేవలు పొందేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలుంటాయన్నారు వాటిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులను మంజూరు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు పేద వర్గాల ఆర్థిక పరిస్థితిని గమనించిన శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ సక్తులు చూపించి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నగదును మంజూరు చేయించడం ఎంతో సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమాంస, ఆవులూరి ఎల్లమంద, వరి కుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు, షేక్ షహనాజ్ బేగం, ఒగ్గు వెంకటరామయ్య, సామంతపూడి నాగేశ్వరరావు, గునుపూడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడం సారే ఉత్సవం

**ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా సహా కన్వీనర్ ఎం గోవర్ధని**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని శ్రీ లలితమ్మ తల్లికి ఆషాడ సారే ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీరెలు, జాకెట్లు, గాజులు, పూలు, పండ్లు, తాంబూలాలతో మేళ తాళాల మధ్య ఆషాడ మాస సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం గోరింటాకు పెట్టుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంనకు జిల్లా సహకన్వీనర్ ఎం గోవర్ధని పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆషాడమాసంలో వాతావరణ మార్పుల కారణంగా ఇంటిల్లపాది సుఖసంతోషాలతో ఆరోగ్యం బాగుండాలని, వ్యవసాయ పనులకు అనుకూల సమయం కనుక పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని గ్రామ దేవతకు ఆషాడం సారే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు మండల కమిటీ సభ్యులు నేలటూరి రమణారెడ్డి మాట్లాడుతూ పంచాంగం ప్రకారం తెలుగు నెలల్లో ప్రతి నెలకు ఒక్కొక్క విశిష్టత ఉందని అందులో ఆషాడ మాసంలో అమ్మవారికి సారే, వివిధ రకాల పూజలు చేయడం వలన శుభ ఫలితాలు వస్తాయని,ఈ మాసానికి దైవ బలం ఎక్కువని ఈ మాసంలో మంత్రోచ్ఛారణ చేయడం వలన కుటుంబం అభివృద్ధి చెందుతుందని, పలు రకాల దోషాలకి హోమాలు ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామ ధార్మిక సమితి సభ్యులు, గ్రామస్తులు మరియు ఖండ ధర్మప్రచారక్. అచ్యుతరావు పాల్గొన్నారు.

## 5వ రోజు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె




**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె ఐదవ రోజు ఆదివారం కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికుల తమ డిమాండ్లను పరిష్కరించాలని నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ చిరు ఉద్యోగులైన తమ కుటుంబాలకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయవలసిన అవసరం ఉందని, మిగిలిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలే రిటైర్మెంట్ వయస్సుని 62 సంవత్సరాలు కి పెంచాలని, జిఓ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, వీటితోపాటు అన్ని రకాల నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జి మురళి, రంగయ్య, సంటయ్య, పాపయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 21వ తేదీన ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం**



**కొమరోలు పెన్ పవర్ జూలై 20**

కొమరోలు మండలం రాజుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ కు ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఆ కారణంగా ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ కు సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని, కావున రైతులు సహకరించవలసిందిగా శ్రీనివాసులు కోరారు.

# అక్రమాలకు హద్దు అదుపులేదా

## అక్రమంగా సాగర్ పైపుల తరలింపు అడ్డుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 20**

యర్రగొండపాలెం నియోజకవర్గం లో ప్రజలు త్రాగు నీటి అవసరాలకు అల్లాడుతుంటే, సమస్య తీర్చాల్సింది పోయి సాగర్ జలాలు అందకుండా చేస్తారా, అక్రమాలకు హద్దు అదుపులేదా అని రాష్ట్రఅదికారప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. యర్రగొండపాలెంలో 6 కిలోమీర్ల మేర సాగర్ పైప్ లైన్లో ఉన్న భారీ 7% పైపులను అక్రమంగా జేసిబి సహాయంతో భూమిలో నుండి తీసి క్రేన్ సహాయంతో లారీలో ఎక్కిస్తుండగా, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అడ్డుకున్నారు. పైపులు అక్రమ తరలింపు పై మార్కాపురం సబ్ కలెక్టర్ కి ,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ ఈ కి పిర్యాదు చేశారు. యర్రగొండపాలెం ఆర్.డబ్ల్యూ.ఎస్ సాగర్ పైప్ లైన్ లో భూమిలో ఆరు అడుగుల లోతులో ఉన్న పైపులను బయటకు తీసి లారీలలో దర్శి నియోజకవర్గానికి కాంట్రాక్టర్ తీసుకుకొనివెళుతున్న సమాచారంతో, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. పైపులను లారిలోకి ఎత్తుతుండగా అడ్డుకున్నారు. జేసిబి పైపులను తీస్తుండగా అడ్డుకుని పైపులు తీయవద్దని వారికి చెప్పారు. సబ్ కలెక్టర్ కు ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ కి పిర్యాదు చేశారు. సాగర్ పైప్ లైన్ లో 6 కిలోమీటర్ల మేర సుమారు 1600 -7% పైపులను భూమిలో నుండి బయటకు తీయడంతో ఈ సంఘటన తీవ్ర విమర్శలకు దారితీసింది. ఒక్కో పైపు విలువ 45వేల రూపాయలు ఉండడంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చుంశనీయంగా మారింది. డీఈ పర్మిషన్ ఇచ్చారని పైపులును తీసుకెళ్లినట్లు కాంట్రాక్టర్ చెప్పడం విశేషం. ఆర్ డబ్ల్యూ.ఎస్, ఎస్ ఈ వివరణ ఇస్తూ అదనపు పైపు లైన్ కావడంతో 1.5 కిలోమీటర్ కి మాత్రమే పర్మిషన్ ఇచ్చానని అన్నారు. యర్రగొండపాలెం సంబందించిన ప్రాజెక్టుకు ఏ హక్కుతో తీసుకెళతారంటూ అధికారులపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అగ్రహం వ్యక్తం చేశారు. భూమిలో నుండి పైప్ లైన్ తొలగించాలంటే ఈ.ఎన్.సి సెక్రటరీ వద్ద అనుమతి తీసుకొని ఈ.ఎన్.సి సెక్రటరీ వద్ద యన్ ఓ సి తీసుకోకోకుండా ఎలా పైపులును దొంగతనంగా తీసుకెళ్తారని, స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చి అనుమతి తీసుకొని పైపులు తీసుకోవాలి అనే నిబంధన ను తుంగలో తొక్కారని మండిపడ్డారు. స్టాండర్డ్ పైప్ లైన్ లో జి.ఎస్ స్టీల్ పైపులు కావడంతో పాటు వచ్చే రోజుల్లో ప్రస్తుత పైప్ లైన్ చెడిపోతే ఈ పైప్ లైన్ ప్రత్యామ్నాయంగా పనికి వచ్చేది కదా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. 7 కోట్ల బడ్జెట్ తో ఏర్పాటు చేసిన స్టాండర్డ్ పైప్ లైన్ ను అడ్డగోలుగా తొవ్వేసి 1600 పైపులును కాంట్రాక్టర్ బయటకు తీయడంతో సమస్య మొదలైంది. గతంలో నేషనల్ హైవే 565 లో డ్యామేజ్ అయిన పైప్ లైన్ కి ప్రత్యమ్యంగా 7 కోట్లతో %ఈ।-చ%7 అనే 90 సంవత్సరాలు కలిగిన పైప్ లైన్ ని యర్రగొండపాలెం ప్రాంత ప్రజల దాహాన్ని తీర్చే లక్ష్యంగా ఏర్పాటు చేయబడినదని అన్నారు. అక్రమంగా కాంట్రాక్టర్లు ఆర్థిక నేరాలకి అనుకూలంగా నిర్దిష్ట అనుమతులు లోబడకుండా, ఈ ఎన్ సి డిపార్ట్మెంట్ నుండి యన్ ఓ సి తీసుకొని ఈ యన్ సి సెక్రటరీ నుంచి అనుమతి పొంది స్థానిక ప్రజాప్రతినిది శాసనసభ్యులకు విషయాన్ని తెలియ పరచాలని అన్నారు. అన్ని అనుమతులతో చేయవలసిన పనిని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారుల వద్ద ఒకటి న్నర కిలోమీటర్లు మాత్రమే అనుమతులు తీసుకొని ఆరు కిలోమీటర్లు పైప్ లైన్ తొలగింపు కు పాల్పడడం అధికార పార్టీ కి యర్రగొండపాలెం ప్రజలపై సవతి ప్రేమని సూచిస్తుందని, ఇంత అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నటువంటి వారికి అండగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఉండకపోతే ఇంతటి దుచ్చర అన్యాయానికి పాల్పడతారా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు 'బుద్ధునితో నా ప్రయాణం

*- డా. బిఆర్ అంబేద్కర్' నాటక ప్రదర్శనకు తరలిరావాలి*

*- ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపు*



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

నేడు నగరంలోని అంబేద్కర్ భవన్ వద్ద బుద్ధునితో నా ప్రయాణం అనే నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈ. మహేష్ నాగ తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు జరిగే నాటక ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులేనని, నాటికను వీక్షిచేందుకు కుటుంబ సమేతంగా తరలిరావాలని ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు వై. హరిబాబు పిలుపుమేరకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి బుద్ధునితో నా ప్రయాణం - డా. బి.ఆర్ అంబేద్కర్ అను తెలుగు నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ నాటక ప్రదర్శనను తిలకించి రథాగత గౌతమ బుద్దుని ధమ్మ మార్గం గురించి తెలుసుకుని, మన తోటి వారికి తెలియజేసి, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రబుద్ధ భారతాన్ని నిర్మింపజేసి, ప్రపంచానికి భారతదేశం విశిష్టత తెలియచేయాలని సూచించారు. ప్రకాశం జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి మండల, గ్రామ స్థాయిలలో ఉన్న ఔత్సాహికులు, బౌద్ధులు, అంబేద్కరీయులు, ఉద్యోగులు, బహుజన మేధావులు, విద్యార్థినీ విద్యార్థులు కుటుంబ సమేతంగా వచ్చి, ఈ నాటక ప్రదర్శనను తిలకించాల్సిందిగా మహేష్ నాగ కోరారు.

## 21 వ తేదీ న గిద్దలూరు జరిగే వైసిపి కార్యకర్తల విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి

*గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి అధ్యక్షతన "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహణ*







**కొమరోలు పెన్ పవర్ జూలై 20**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా కొమరోలు మండలం వైసీపీ కన్వీనర్ మేరీగా రవికుమార్ ,కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి,కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు తెలిపారు. గిద్దలూరు లోని విట్ట సుబ్బ రత్నం కళ్యాణ మండపంలో ఈనెల 21వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ స్థాయి వైసీపీ కార్యకర్తల విస్తృత సమావేశం ఏర్పాటు చేశారని వారు తెలిపారు. సమావేశంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలను బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే నినాదంతో ప్రజలను చైతన్యం పరిచేందుకు వీలుగా కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారని వారు తెలిపారు. అంతేగాక గత ఏడాదిగా రాష్ట్రంలో వైసీపీకి పెరుగుతున్న ఆదరణను కూటమి ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకత ఆగ్రహాన్ని వివరిస్తూ , ప్రజలలో చైతన్యం కల్పించేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కావున కొమరోలు మండలంలోని వైసిపి కి చెందిన ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పార్టీ అభిమానులు గిద్దలూరు లో జరిగే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# స్వచ్ఛతకు మొదటి అడుగు.. ప్లాస్టిక్ వాడకానికి చెక్ పెట్టడమే

## ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వానికి బాసటగా నిలుద్దాం -మున్సిపల్ కమిషనర్ రమణ బాబు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించాలంటే ప్లాస్టిక్ నిషేధం అత్యవసరమని మున్సిపాలిటీ కమీషనర్ ఈ వి రమణ బాబు అన్నారు. ప్లాస్టిక్ వాడకం విషయలో ప్రజలు మేల్కొనాలన్నారు, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకంతో వాతావరణం తీవ్రంగా కలుషితమవుతోందని, గృహాలు, కాలనీలు, డ్రైనేజీ వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆయన తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ పదార్థాలు మాత్రమే కాకుండా, ఒకసారి వాడేసి పారేసే ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని కూడా పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ వాడకంతో ముఖ్యంగా మైక్రో ప్లాస్టిక్ ద్వారా మన ఆహారంలోకి హానికరమైన రసాయనాలు చేరే ప్రమాదం ఉందన్నారు దాంతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు



సంక్రమించే అవకాశం మెండుగా ఉందని పేర్కొన్నారు.. ప్లాస్టిక్ వాడకం వలన డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుని వరదలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు అలాగే ప్లాస్టిక్ అనేది నేల, నీటి వనరుల్ని కలుషితం చేస్తుందని పేర్కొన్నారు ప్లాస్టిక్ తినడం వల్ల పశువులు, పక్షులు మరణిస్తున్నాయని రమణ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ నిషేధం విషయంలో ప్రజలందరూ ప్రభుత్వానికి బాసటగా నిలవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిర్మూలనకు నిబంధనలు పెట్టడమే కాకుండా, వాటిని కఠినంగా అమలు చేయాలని.. మరోవైపు ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని కమీషనర్ రమణ బాబు సూచించారు. ప్లాస్టిక్ నిషేధం ఒక్క ప్రభుత్వ బాధ్యత కాదు, ప్రతి ఒక్క పౌరుని ధర్మంఅన్నారు మన భవిష్యత్తు తరాల కోసం, నేడు ప్లాస్టిక్ ను నిషేధించాల్సిదేనన్నారు.

## భైరవకోనలో భక్తులు సందడి



**సిఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవ కోన లో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పోటెత్తారు. జలపాతంలో స్నానాలు ఆచరించి భైరవకోన లోని త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని కాలభైరవ స్వామిని దర్శించుకుని పర్యాటకులు భక్తులు పూజలు చేశారు పామూరు మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన కేతు వెంకటేశ్వర్ రెడ్డి ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులును తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. వెంకటేశ్వరరెడ్డి ఆదిలక్ష్మి కుమారులు వెంకట్రామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జయరామిరెడ్డి లు దేవస్థానం అభివృద్ధికి పదివేల నూట పదహారు రూపాయలు ను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సి ఎస్ పురం పంచాయతీ కార్యదర్శి వి బ్రహ్మానందరెడ్డి, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, దూబగుంట ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఆల్ఫా జయ రామిరెడ్డి, చెరుకుపల్లి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు శాఖాగ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నాడు చదవడం మాకిష్టం కార్య క్రమంలో భాగంగా ఆదివారం నాడు జరిగిన వ్యాసరచన పోటీలునిర్వహించగా పోటీల్లో విజేతలైన విద్యార్థులు జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి దివ్య రెండో బహుమతి ప్రేమ్ స్వరూప్ మూడో బహుమతి జెస్మిత లు చేజిక్కించుకున్నారు. సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి రాజశేఖర్ రెండవ బహుమతి సాయి ప్రతాప్ మూడవ బహుమతి భాస్విత సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజేతనైన విద్యార్థులకు నంద్యాల కార్తికేయ తన సొంత నగదుతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యా యులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి కార్యదర్శి ఎస్డి.ఫరూఖ్ సాయి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలసిన రమణారెడ్డి, వెంకటేశ్వరరావు



**పొదిలి, పెన్ పవర్, జూలై 20**

జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని రాష్ట్ర వైసీపీ నాయకులు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లు కలిశారు రమణారెడ్డి, వెంకటేశ్వరరావు లకు రాష్ట్రస్థాయితోపాటు జిల్లాకు కూడా వైసిపి అదనపు బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం అప్పగించింది ఈ సందర్భాన్ని పునస్కరించుకొని ఆదివారం నాడు వారు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తో పాటు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే వారికి శాలువలు, పూల బొకేలను అందించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛంద సంస్థకు ఆక్సిజన్ మిషన్లు, వీల్ చైర్లు అందజేత

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 20**

మార్కాపురం మానవతా స్వచ్ఛంద సంస్థకి తిప్పిశెట్టి రంజిత్ కుమార్ జయంతి సందర్భంగా ఆయన కుమార్తెలు జోహిత, రితిక లక్ష రూపాయల విలువ చేసే రెండు ఆక్సిజన్ మిషన్లు, వీల్ చైర్ లను అందజేశారు. వీటిని ఇంటిలో ఉండి చికిత్స తీసుకుంటున్నటువంటి పేషెంట్లకు, ఆక్సిజన్ అందక ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా ఈ మిషన్లు తీసుకువెళ్లి వినియోగించుకోవచ్చని సంస్థ సభ్యులు తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. వీటి అవసరం ఉన్నవారు సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా జోహిత, రితికలకు సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటక చెన్నారెడ్డి,పీవీ కృష్ణారావు, ఆర్కే జీ నరసింహం, భాస్కర్, గుంటక సుబ్బారెడ్డి, బండి చిన్న తదితరులు పాల్గొన్నారు.



## కూటమి నేతలపై వైసిపి నగర అధ్యక్షురాలు నూరీ ఫాతిమా ఫైర్



**పెన్ పవర్, గుంటూరు, జులై.20**

కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలకు అవస్థలు తప్పడం లేదని వైసీపీ గుంటూరు నగర అధ్యక్షురాలు నూరీ ఫాతిమా ఆరోపించారు. గుంటూరులో కురిసిన భారీ వర్షానికి నగరంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. 3 వంతెనలు వర్షపు నీటితో నిండిపోయింది. పాలకులకు ముందుచూపు లేని కారణంగా గుంటూరు నీట మునుగుతోందని ఫాతిమా చెప్పారు. త్వరలో నిర్మించే శంకర విలాస్, నందివెలుగు బ్రిడ్జిలను ఇలా చేయవద్దని హితవు పలికారు.

## జిఎంసికి సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీస్ అవార్డుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అభినందన



**పెన్ పవర్, గుంటూరు, జులై 20**

కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీస్ అవార్డు. గెలుచుకుంది. ఈ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరాం, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి సురేష్ కుమార్ లతో కలిసి ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందించారు. తిరుపతిలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మిషన్ అవార్డులు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో ప్రజలకు స్వచ్ఛత సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు ఈ అవార్డులు ప్రేరణనివ్వాలనీ, రాష్ట్ర ప్రభుత్వం దీనికి అన్ని విధాల సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి ఎంహెచ్ఓ జె.రామారావు మరియు ప్రజారోగ్య విభాగ కార్మికులు, హాజరయ్యారు.

## జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలి

### -జర్నలిస్టు సంఘాలు



**పెన్ పవర్, గుంటూరు, జులై 20**

కోవిడ్ సమయంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాస్‌లను జర్నలిస్టులకు తిరిగి మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్( ఏ పిడబ్ల్యూజేఎఫ్ ) మరియు బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ( ఏ పి బి జె ఏ ) సంయుక్తంగా కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కి గుంటూరు జిల్లా క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారూ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైల్వే పాస్‌ల విషయాన్ని తప్పకుండా పార్లమెంటులో ప్రస్తావిస్తాను నిలిపివేసిన రాయితీ పాస్‌లు మళ్లీ అమలులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు. వినతిపత్రంలో, గ్రామీణ మరియు ప్రాంతీయ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణం ఎంతగానో అవసరమని, రాయితీ పాస్‌ల పునరుద్ధరణ జర్నలిస్టుల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందనీ పేర్కొన్నారు. ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సౌకర్యార్థం పాస్‌ల మళ్లీ ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బోస్క సువర్ణబాబు, జనరల్ సెక్రటరీ కేశంసెట్టి శ్రీనివాస్, మోపర్తి సువర్ణరాజు, యదనపుడి ఆరుద్ర, గాజుల బ్రహ్మం,బిరుదుల రాజేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం....

### పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహణలో భారీగా తరలివచ్చిన జన సముద్రం -పసుపు మయమైన పురవీధులు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 20**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పట్టణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక గుంటూరు రోడ్డు వద్ద ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి జమిందార్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో ప్రారంభమైంది. ర్యాలీలో అశేష జనవాహిని తరలివచారు.ఈ కార్యక్రమం ఉదయం 9గంటలకు పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరాటం జరిగింది. ఈ ర్యాలీలో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు. ప్రధాన రహదారులు పసుపు రంగు (టీడీపీ జెండా రంగు) మయంగా మారాయి, రోడ్లు కిక్కిరిసిపోయాయి. ర్యాలీలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు,వేలాదిగా పాల్గొన్నారు. తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబు నాయుడు జిందాబాద్, కూటమి నాయకులు జిందాబాద్, వంటి స్లోగన్లతో వాతావరణాన్ని ఉత్సాహపరిచారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ ర్యాలీలో వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ శివుని బొమ్మ సెంటర్‌కు వచ్చాక శివుడి విగ్రహానికి అభివాదం చేసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రేతేక పూజలు నిరవహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని, పార్టీ ఐక్యతను ప్రదర్శించారు. ర్యాలీ జమిందార్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్న తర్వాత, అక్కడ ఏర్పాటు చేసిన సభా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సభలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు మరియు స్వర్గీయ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎన్టీఆర్ మరియు కోడెల శివప్రసాదరావు యొక్క త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. అనంతరం కొత్త కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం సభలో కొత్తగా ఎంపికైన నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడిగా గట్టుపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా గూడూరి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా కుంచాల బాజీ, అత్తులూరి సీతయ్య, గురజాల నాగేశ్వరరావు, మంగళగిరి ఆనంద్, షేక్ అల్లాబక్షు, సానే శ్రీనివాసరావు, మేడికొండ కనకయ్య, మోతే రమేష్ బాబు, షేక్ బుడే, మంద కోటయ్య, పోక జయమ్మ, నేలటూరి పద్మ, రాఘవమ్మ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కొత్త కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పార్టీ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జమిందార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభకు 2 వేల మందికి పైగా హాజరయ్యారు. కొత్తగా ఎంపికైన పట్టణ కమిటీలో 14 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సభలో పలువురు నాయకులు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు. ఈ ప్రసంగాలలో తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, మరియు నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్పార్టీ కార్యకర్తలను ఐక్యంగా ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం వల్ల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ యొక్క బలమైన స్థితిని మరియు కార్యకర్తల ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ర్యాలీలో దాదాపు 5 వేల మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, మరియు అభిమానులు పాల్గొన్నారు. ర్యాలీ మార్గంలో ప్రధాన రహదారులు దాదాపు 2 గంటల పాటు కార్యకర్తలతో నిండిపోయాయి. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ తమ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి కారణమైంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు కొట్టా కిరణ్ కుమార్, కొల్లి బ్రహ్మయ్య, కె విజయ్ కుమార్, షేక్ మీరావాలి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డు అందుకున్న ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి !




**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:**

పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు (కేసిటి) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డు అందుకున్నారు. వైఎంకె అకాడమీ స్వచ్ఛంద సేవా సంస్థ వారు విజయవాడ అజిత్ సింగ్ నగర్ గుజళ్ళ సరళ దేవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వైఎంకె అకాడమీ వ్యవస్థాపకులు గల్లా రూఫస్ పాల్ తదితరులు నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డును డా. కొల్లూరి కి అందజేశారు. గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు డా. కొల్లూరి అందిస్తున్న నిస్వార్థ సేవలకు గాను ఈ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో ఏడు రాష్ట్రాలకు చెందిన 200 మంది పాల్గొని వివిధ రంగాలలో అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల ఛైర్మన్ మామిడి వెంకట వరప్రసాద్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం వైద్య శిబిరముల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎండూరి కాంతారావు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్యవైశ్య యువజన సంఘం తక్షణ మాజీ అధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ తదితరులు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

## సేవకు ప్రతిరూపం రోటరీ!




**వేటపాలెం,పెన్ పవర్ ,జులై 20**

సమాజంలో అవసరాలను గుర్తించి సేవలందించడంలో రోటరీ ముందంజలో ఉందని, సేవకు ప్రతిరూపం రోటరీ సంస్థ అని రోటరీ 3150 డిస్ట్రిక్ట్ పూర్వపు గవర్నర్ పి. శివన్నారాయణ తెలిపారు. వేటపాలెం రోటరీ క్లబ్ 2025– 26 సంవత్సర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో ఆదివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులుగా ఏవీ. సురేష్ బాబు రెండోసారి, కార్యదర్శిగా అక్కల చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారిగా రొండా దశరధరామిరెడ్డి నియమితులు కాగా ఫాస్ట్ గవర్నర్ శివన్నారాయణ ఇన్స్టలేషన్ అధికారిగా అధ్యక్ష, కార్యదర్శులచే ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. నూతన సభ్యులు అయిన పోలకం చంద్రశేఖర్‌కు రోటరీ పిన్ అందించి క్లబ్‌లోకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేటపాలెం రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని, క్లబ్ పురోభివృద్ధికి తోడ్పడి సభ్యులను పెంచాలని, సేవాభావం కలిగిన వారు క్లబ్ సభ్యులుగా చేరాలని అన్నారు. గ్రామానికి చెందిన పల్లపోలు నాగమనోహర్ లోహియా తన శరీరాన్ని మరణానంతరం రోటరీకి దానం చేస్తున్నట్లు సభాముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు, అన్యువల్ గివింగ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కెఎస్ఆర్‌కె. ప్రసాద్, ఛార్టెడ్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, ఏవీ. సురేష్ బాబు, ఏ. చంద్రశేఖర్ రెడ్డి, కొత్త శ్రీనివాసరావు (వాసు), కె. శివరామకృష్ణ, ప్రత్తి వెంకట సుబ్బారావు, బట్ట మోహనరావు, పి. శ్రీనివాసరావు, పి. చంద్రశేఖర్, ఊట్ల వెంకటేశ్వర్లు, దివి పవన్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**వేటపాలెం,పెన్ పవర్,జులై 20**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి శివారులో వేంచేసి ఉన్న పందిల్లమ్మ అమ్మవారి సంబరాలు సందర్భంగా ఆదివారం పొంగళ్ళు మొక్కులు చెల్లించుకునేటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు వీరిని ఆలయ కమిటీ పెద్దలు స్థానిక నాయకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ చేయించి పూజారి గారిచే అమ్మవారి సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవత అయిన పందెల్లమ్మ తల్లి సంబరాలు ఘనంగా చేసుకొని పొంగళ్ళు మొక్కలు చెల్లించుకునేటువంటి పందిళ్ళపల్లి గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అమ్మవారు గ్రామస్తులు అందరినీ కూడా చల్లగా చూడాలని రాబోయే రోజుల్లో పందిళ్ళపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు కోలా రామయ్య రెండా సత్యనారాయణ రెడ్డి తిరుమల శ్రీనివాసరావు తిరుమల సాంబయ్య ఆనాల నరసింహారావు స్థానిక నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు నాచక వీరభద్రయ్య పోలకం చంద్రశేఖర్ పెరిసెట్ల బాలచంద్ర నాచక మల్లేశ్వరరావు గుత్తి లింగమూర్తి నరహరి శివయ్య కడెం జయశంకర్ తదితర నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మచిలీపట్నం సబ్ డివిజన్ ప్రజలకు పోలీసు విజ్ఞప్తి

మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:



మచిలీపట్నం సబ్ డివిజన్ వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ధర్నాలకు గాని, ర్యాలీలకు గాని, సమావేశాలకు గాని ఎలాంటి అనుమతి లేదు. ఒకవేళ ఏదైనా సమావేశం, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించు కోవాలంటే తప్పనిసరిగా పోలీస్ అనుమతి పొందవలెను. అనుమతి లేకుండా సమావేశాలు, సభలు నిర్వహించినట్లయితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# శాకంబరీ దేవిగా పోలేరమ్మ అమ్మవారు.

**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 20**

భట్టిప్రోలు మండలం సూరేపల్లి శివారు వేమవరం గ్రామములో కొలువై యున్న,భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుచున్న గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారు ఆదివారం శాకాంబరీ దేవతా రూపిణీ గా అవతారము దాల్చి సర్వ జనులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన అర్చకులు దా రా నారాయణమూర్తి పర్యవేక్షించారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## రాజకీయాలు.. పార్టీలకు అతీతంగా

# చంద్రబాబు సంక్షేమం అమలుచేస్తున్నారు

**గతపాలకుల్లా వేధింపులు.. తప్పుడు కేసులు ఈ ప్రభుత్వంలో లేవు : ప్రత్తిపాటి**

**అర్హత కలిగిన వైసీపీవారికి పథకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది : ప్రత్తిపాటి.**

**అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు... ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించండి : ప్రత్తిపాటి**

**అర్హులైన వారికి త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తాం : ప్రత్తిపాటి**

**సందెపూడి, జాలాది గ్రామాల్లో అభివృద్ధిపనులు ప్రారంభించి, ప్రజలతో మాట్లాడిన ప్రత్తిపాటి.**

**వర్షంలోనూ ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, పనితీరు గురించి ప్రజలతో మాట్లాడిన ప్రత్తిపాటి.**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 20:**

ఆస్తులు, భూములు, ప్రాణాలు పోతాయన్న అభద్రతా భావం నుంచి... ప్రజలందరూ సంతోషంగా తమపనులు చేసుకుంటూ హాయిగా జీవిస్తున్నారని, అందుకు కారణం ముఖ్యమంత్రి సమర్ధ నాయకత్వమేనని, గత పాలకుల్లా ప్రజల్ని ఇబ్బందిపెట్టే విధానాలు, కక్ష సాధింపులు కూటమిప్రభుత్వంలో ఉండవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలం సందెపూడి, జాలాది గ్రామాల్లో ప్రత్తిపాటి పర్యటించారు. జోరున వర్షం కురుస్తున్నా ఇళ్లకు వెళ్లి, ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. జాలాదిలో రూ.40లక్షల వ్యయంతో వేసిన మెటల్ రోడ్లు, సందెపూడిలో రూ.13లక్షలతో వేసిన సీసీ రోడ్లు ప్రారంభించిన ప్రత్తిపాటి... ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**ఒక్క పింఛన్లకే చంద్రబాబు ఐదేళ్లలో రూ.1.75లక్షలకోట్లు వెచ్చిస్తున్నారు..**

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై నిలవాలని, సందెపూడి తొలినుంచీ ఏకపక్షంగా టీడీపీకి పనిచేస్తోందని, గ్రామస్తులు చెప్పిన సమస్యల్ని తప్పక పరిష్కరిస్తానని, అభివృద్ధిపనుల్ని కూడా పూర్తిచేస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. అర్హులైన వారికి పింఛన్లు తప్పక అందిస్తామన్నారు. తల్లికి వందనంతో పాటు, ప్రతి బీద కుటుంబానికి దీపం-2 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, త్వరలోనే ఉచిత బస్ ప్రయాణంకూడా మహిళలకు అందుబాటులోకి రానుందన్నారు. చంద్రబాబు ఎప్పుడూ మహిళల సంతోషానికే ప్రాధాన్యత ఇస్తారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఏటా పింఛన్లకే రూ.34వేలకోట్లు చెల్లిస్తోందన్నారు. ఐదేళ్లలో కేవలం పింఛన్లకే రూ.1.75లక్షలకోట్లు వెచ్చిస్తోందన్నారు. మహాశక్తి పథకాన్ని పీ-4కు అనుసంధానించే ఆలోచనలో ప్రభుత్వముందన్నారు. నిరుద్యోగ భృతి కూడా త్వరలోనే అమల్లోకి వస్తుందన్నారు. ఇంటి స్థలం లేని అర్హులకు గ్రామాల్లో 3 సెంట్లు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు.

**రీసర్వే సమస్యలే జగన్ కు శాపంగా మారాయి.. కూటమి ప్రభుత్వం సంవత్సరంలో సమస్య పరిష్కరిస్తుంది..**

రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల్ని ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల తడక సర్వేవల్ల ప్రతి రైతూ ఇబ్బందులు పడుతున్నాడని, గందరగోళంగా నిర్వహించిన భూముల రీసర్వేసమస్యలు ఇప్పటికీ రాష్ట్ర రైతాంగాన్ని పట్టిపీడిస్తున్నాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ఇంకా అవస్థలు పడేవారన్నారు. రాళ్లుమార్చడం..గట్లు తొలగించడం.. పాస్ పుస్తకాల్లో తప్పుల వంటి సమస్యలన్నీ సరిదిద్దడానికి సమయం పడుతుందన్నారు. రీసర్వేలో చేసిన తప్పులే జగన్ కు శాపంగా మారాయన్న ప్రత్తిపాటి.... మరో సంవత్సరంలో భూముల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే చెప్పారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.

**ముఖ్యమంత్రి పార్టీలకు అతీతంగా అర్హులైన వైసీపీవారికి పథకాలు అందిస్తున్నారు..**

జగన్ అమ్మఒడి పేరుతో తల్లుల్ని మోసగించాడని, బటన్ నొక్కుడు ముసుగులో అన్నివర్గాలను దగాచేశాడని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు ఎందుకు మద్ధతిస్తున్నారో ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. 76 ఏళ్లవయసులో చంద్రబాబు పడుతున్న కష్టం మనకోసమేనని అందరూ గ్రహించాలన్నారు. వైసీపీకి మద్ధతివ్వని ప్రతి కుటుంబాన్ని గతపాలకులు వేధించారని, ఆఖరికి ప్రజల ఆస్తులు..భూములు కూడా కాజేశారని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ నాయకత్వం.. ముఖ్యమంత్రి ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, తప్పుడుకేసులతో వేధింపులకు పాల్పడటం లేదని, పార్టీలకు అతీతంగా వైసీపీవారికి కూడా పథకాలు అందిస్తున్నారన్నారు. ఏడాదిలో ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి రూ.1000కోట్ల అభివృద్ధి %--% సంక్షేమం ఫలాలు అందాయన్న ప్రత్తిపాటి, అభివృద్ధికి మారుపేరు చంద్రబాబనే నిజాన్ని అందరూ గ్రహించాలన్నారు. గతపాలకులు రోడ్లపై గుంతలు పూడ్చలేదని, ఆఖరికి వాగుల్లో పూడిక కూడా తీయలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపురి వెంకయ్య, అల్లూరు ప్రసాద్, బాబు, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల అభివృద్ధి కార్యక్రమాలు

## పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై.20**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వాడవాడల అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 43వ డివిజన్ సుగాలి కాలనీలో సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమాన్ని గళ్ళా మాధవి, పెమ్మసాని చంద్రశేఖర్ నిర్వహించారు. తొలుత సాయిబాబా రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి గళ్ళా మాధవి, పెమ్మసాని చంద్రశేఖర్, కోవెలమూడి రవీంద్రలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు తీరు, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ డివిజన్లో అనేక సమస్యలను గుర్తించాము. ఈ సమస్యలు అనేక ఏళ్లుగా తిష్ట వేసి ఉండటం వలన ఈ సమస్యల అలాగే ఉన్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేక వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయి. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ దీపాలు, కుక్కల సమస్యలను మన దృష్టికి తీసుకొస్తున్నారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తున్నాము. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసాము. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే అభివృద్ధి సంక్షేమ సాధ్యము. ఆయన ఆలోచనతో ఈ పీ4 ను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించబోతున్నాము. జగన్ రెడ్డి పాలనలో వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి లబ్ధిదారులను వైసిపి మోసం చేసింది. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నియోజకవర్గ మొత్తాన్ని అభివృద్ధి చేస్తున్నాము. గుంటూరు నగర ప్రజల చిరకాల కోరిక అయిన శంకర్ విలాస్ బ్రిడ్జి, విస్తరణ పనులు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతోనే సహకారం అయింది. ఎవరెన్ని కుట్రలు చేసిన ఎంపి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ...**

ఎన్డీయే కూటమి పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా గడపగడపకు తిరిగి ప్రజాభిప్రాయాలు, సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తాము. సంక్షేమం అభివృద్ధి అనే నినాదంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది దీనికి ప్రజల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలు తమకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పెన్షన్ లబ్ధిదారులతోపాటు తమ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారన్న ఆనందంతో మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అలాగే ఈ డివిజన్లో ఇళ్ల పట్టాల సమస్య ఉంది. ఎమ్మెల్యే గళ్ళ మాధవితో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, మూల్పురి పేరయ్య, వెంకటేష్, సింహాద్రి కనకాచారి, కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి వర ప్రసాద్, నుకవరపు బాలాజీ, ముప్పా వేణు బాబు, గుర్రం ప్రసాద్, తాళ్ళ వెంకటేశ్ యాదవ్, మద్దిరాల మ్యానీ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో

# నిలిచిన మూడు నిండు ప్రాణాలు

**ఇద్దరు కుమార్తెలతో రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు యత్నించిన మహిళ**

**వేగంగా స్పందించి వారి ప్రాణాలను కాపాడిన వెదుళ్ళపల్లి ఎస్సై**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 20:**

పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ కుటుంబ సభ్యులు వెదుళ్ళపల్లి ఎస్సై వారి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ఒత్తిడికి లోనైనప్పుడు ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టూవర్టుపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఒక మహిళ తన ఇద్దరి కుమార్తెలతో ఆదివారం ఉదయం ఆత్మహత్యకు ప్రయత్నించింది. సమయస్ఫూర్తిగా వ్యవహరించి వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా వారి ప్రాణాలను కాపాడారు. వివరాలలోకి వెళితే ఒక మహిళ ఇద్దరు పిల్లలతో కలిసి రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తుందని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు కాల్ వచ్చింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలు మేరకు వెదుళ్ళపల్లి ఎస్సై త్వరితగతిన స్పందించి వారి సిబ్బందిని వెంటపెట్టుకుని ఘటనా స్థలానికి చేరుకుని, స్టూవర్టుపురం రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు యత్నించిన మహిళ, ఆమె కుమార్తెలను చాకచక్యంగా కాపాడినారు. వారు ఆత్మ హత్యకు యత్నించడానికి దారి తీసిన కారణాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ వివాదాల నేపథమే కారణమని తెలుసుకొని, వారి నివాసానికి వెళ్లి ఇరువురికి కుటుంబ విభేదాల పై కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబ సమస్యలను పరస్పర చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించి, వారిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు వేగంగా స్పందించడం వల్లనే ముగ్గురు ప్రాణాలు నిలిచాయని, క్షేమంగా వారిని తీసుకువచ్చినందుకు వెదుళ్ళపల్లి పోలీసులకు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వ్యక్తిగతంగా కుటుంబ పరంగా ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయన్నారు. వాటిని సానుకూలంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకుంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఎలాంటి ఒత్తిడిలోనైనా ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఒక్కసారి మీ కుటుంబం, పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్క సమస్యకు తప్పనిసరిగా పరిష్కార మార్గం ఉంటుందన్నారు. తగిన సలహా, మార్గదర్శనం కోసం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ "శక్తి బృందాలను" ను ఏర్పాటు చేసిందని, మహిళలపై వేధింపులు, గృహ హింస, కుటుంబ విభేదాల వంటి సమస్యల పరిష్కారానికి మహిళా పోలీసులతో కూడిన ప్రత్యేక బృందం అందుబాటులో ఉందని, జిల్లా ప్రజలు వీరి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. 100/112 నెంబర్ల నుండి వచ్చే కాల్స్ పట్ల పోలీస్ అధికారులు వేగంగా స్పందించాలన్నారు. తద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడడానికి ఆస్కారం ఉంటుందన్నారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనే దానికి నిదర్శనమన్నారు. వెదుళ్ళపల్లి పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు నిండు ప్రాణాలు కోల్పోయే వారని తెలిపారు. పోలీసులు ప్రతినిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉండాలన్నారు. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమన్నారు. వేగంగా స్పందించి ముగ్గురి నిండు ప్రాణాలను కాపాడిన వేదుళ్లపల్లి ఎస్సై భాగ్యరాజ్ ని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రైతుల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజ్‌ని ఆధునికరించండి

### టిడిపి నేతలు వినతి



**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 20**

భట్టిప్రోలు మండల పరిధిలోని కనగాల అప్ ల్యాండ్ రైతుల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ కాలువను ఆధునికరించాలని భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మా గ్రామంలో విన్నవించారు. ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఆనందబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన టిడిపి శ్రేణులు ఆయనకు పలు విషయాలను వివరించారు.కనగాల అప్లాండ్ భట్టిప్రోలు నుంచి గూడవల్లి గంగోలు వరకు మూడు కిలోమీటర్ల పరిధి ఉన్నదని ఈ మురుగు కాలువ తూటి కాడ గుర్రపు డెక్క ఆకుతో పెన వేసుకుపోయి ఉన్నదని,దీని కారణంగా గతంలో వరి పొలాలు నీట ముంపు గురయ్యాయని ఆయనకు తెలిపారు. ఈ మురుగు కాల్వ ఆయకట్టు మూడు వేల ఎకరాల మాగాణి భూమి నీటిముంపు గురికాకుండా ఎప్పటి కప్పుడు మురుగు నీరు దిగువకు వెళ్ళిపోయే విధంగా తూటికాడను తొలగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడ్ల జయశీలరావు,టిడిపి నాయకులు అంజిబాబు,డొక్కు శ్రీనివాసరావు,వంగర వీరయ్య,కంభం సుధీర్,వేల్పూరి వెంకట్రావు,కొన్నిపాటి లోకానంద్,ఇర్ఫాన్ బేగ్,కుంచే వెంకటేశ్వరరావు తదితరులున్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు టిడిపి శ్రేణులు తెలిపిన వివరాలను ఆలకించిన ఆయన రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు సూచిస్తామన్నారు. పార్టీ రూపొందించిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి తెలియపరచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

## వైసీపీనాయకులు, ముఖ్యంగా విడుదల రజినికి ప్రత్తిపాటి పుల్లారావును విమర్శించే అర్హత లేదు

### టిడిపి ఎస్సీ సెల్ నాయకులు లెనిన్ బాబు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 20:**

పట్టణంలోని ప్రత్తిపాటి గెస్ట్ హౌస్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ సెల్ నాయకులు లెనిన్ బాబు మాట్లాడారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ముఖ్యంగా విడుదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావును విమర్శించే అరత లేదని ఆయన స్పష్టం చేశారు. ఒక కార్యకర్తగా కూడా విడుదల రజని చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీలో పనిచేయలేదని, అటువంటి అర్హత లేని , ప్రత్తిపాటి పుల్లారావు రాజకీయ భిక్ష వలన, మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా చేసి అభివృద్ధి చేస్తే, వెన్నుపోటు పొడిచారని లెనిన్ బాబు ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు తమ దళిత వార్డుల్లో ఆమె ఎందుకు తిరగలేదని, తమ వార్డుల్లో తిరగడానికి ఆమెకు భయమేసిందని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నాయకులు 12వ వార్డులో గానీ, మిగతా వార్డుల్లో గానీ ఎలాంటి పనులు చేయలేదని, నాయకులు పట్టించుకోలేదని, కాలువలు గానీ, రోడ్లు గానీ వేయలేదని ఆయన విమర్శించారు. ప్రత్తిపాటి పుల్లారావు వచ్చిన తర్వాత నుంచి చిలకలూరిపేటలో రోడ్లు, కాలువలు, సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యలు అన్నింటికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్నారని లెనిన్ బాబు పేర్కొన్నారు. విడుదల రజని ఏ రోజైనా వార్డుల్లోకి వచ్చి ప్రజల సమస్యలను తీర్చారా అని ఆయన సవాల్ విసిరారు.

## గిలకలదిండి మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20**

కోస్టల్ సెక్యూరిటీ ఇంచార్జి డిఐజి విశాఖపట్నం గోపినాథ్ జట్టి ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడషనల్ ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ జి.భీమా రామ మధుసుధన రావు పర్యవేక్షణలో గిలకలదిండి తుఫాన్ షెల్టర్ ప్రాంగణం నందు గిలకలదిండి మెరైన్ పోలీస్ ఆధ్వర్యంలో విజయవాడ సెంటినీ హాస్పిటల్ చే గ్రామమునందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరమునకు గిలకలదిండి, గారలదిబ్బ, బందరు కోట గ్రామాలకు చెందిన సుమారు 140 మందికి ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు, గుండెకు సంబంధించి ఈసీజీ 2డి ఎకో పరీక్షలు ఉచితం గా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గిలకలదిండి ఇంచార్జి వాటపల్లి రమేష్ , సెంటినీ హాస్పిటల్ వారి వైద్య బృందం మరియు గిలకలదిండి ఇన్స్పెక్టర్ కే.వంశీకృష్ణ, ఎస్ఐలు వి.జె.చంద్ర బోస్, పరింకాయల.మురళి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# చల్లా వారి దేవర కొలుపులకు హాజరైన ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

మండలంలోని ఓగూరు గ్రామంలో జరిగిన చల్లా వారి దేవర కొలుపుల కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు భోగినేని వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా హరిబాబు, చల్లా మనోజ్, రాయపాటి శ్రీనివాసరావు, పచ్చవ తిరుపతి స్వామి, చల్లా మోహన్, బత్తిన కోటేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష సాధింపే

### -బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

మిథున్ రెడ్డి అరెస్ట్, పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారు ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపే నని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము అని అన్నారు.ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం అని అన్నారు.కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి, వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో పచ్చ మీడియాలో రాయిస్తారు అని అన్నారు. ఆ తర్వాత అతనే మాస్టర్ మైండ్ అంటూ చుట్టూ కథ అల్లుతారు, దానికి అనుగుణంగా కొంతమంది వద్ద భయపెట్టి స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు అని అన్నారు. అలా ఇరికించి జైల్లో వేసే ప్రయత్నాలు చేస్తున్నారు,దానిలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డి పై కేసు నమోదు చేశారు అని అన్నారు. అవినీతి జరిగిందా లేదా అనేది ప్రజలకు తెలుసు ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది? ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి భయపెట్టాలని చూస్తున్నారు అని అన్నారు. నిజాలు నిధానంగానైనా బయటకు రాక మానదు, త్వరలోనే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారు అని మధుసూదన్ యాదవ్ అన్నారు.

# వీ బైలు గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 20**

మండలంలోని వీ బైలు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు వి బైలు మాజీ సర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నేడే ఉచిత నేత్ర వైద్య శిబిరం

### శాంతి రామ్ వైద్యశాల సౌజన్యంతో

### విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరులో ని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం నాడు నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రానాథరెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిరానికి కంటి వైద్యం కోసం వచ్చే వారు ఆధార్ కార్డు , ఈఎచ్ ఎస్ కార్డు వెంట తీసుకొని రావాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు , వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శేషగిరిరావు మరణం పార్టీకి తీరని లోటు : ప్రత్తిపాటి

### పిన్నెల్లి సోదరుల ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి శేషగిరిరావు : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 20**

టీడీపీ సీనియర్ నాయకుడు, నంబూరి శేషగిరిరావు మరణవార్త ఆవేదనకు గురిచేసింది. తెలుగుదేశం పార్టీ నిబద్ధత కలిగిన నిజాయతీపరుడైన ఒక మంచి నాయకుడిని కోల్పోయింది. ఆయన మరణం నిజంగా పార్టీకి తీరనిలోటు. శేషగిరిరావు తొలినుంచీ ధైర్యసాహసాలతో పార్టీకోసం పనిచేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ అప్పటి వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈ.వీ.ఎమ్ లు పగులగొట్టి వీరంగం వేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ప్రశ్నించి, టీడీపీ కేడర్లో కొత్త ఉత్సాహం నింపిన నాయకుడు. మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు సాగించిన ఫ్యాక్షన్ రాజకీయాలను ధైర్యంగా ఎదిరించిన ధీశాలి శేషగిరిరావు. అటువంటి నాయకుడు అకాలమరణం చెందడం నిజంగా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. శేషగిరిరావు కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

**బల్లికురవ పెన్ పవర్ జులై 20**

నేడు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌ! శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఉదయం 9:00గం!లకు ఒంగోలు నియోజకవర్గం, ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలోని 36వ డివిజన్ లో – సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం – 36వ డివిజన్ – ఒంగోలు నగరం లొ పాల్గొనేదరు అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# సీయం బాబుది కక్షపూరిత రాజకీయాలు

లిక్కర్ స్కాం పేరుతో అక్రమ అరెస్ట్ లు
ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ అన్యాయం
మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం
కక్షపూరిత రాజకీయాలు ఎల్లకాలం సాగవు
కూటమి అరాచకాలపై కామిరెడ్డి ఆగ్రహం



**పెళ్లకూరు,పెన్ పవర్, జూలై 20**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి సీయం చంద్రబాబు కపాలన సాగిస్తూ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టుచేయడంపై కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ అనేది వట్టి అభూతకల్పనని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బలహీనపరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ వైఎస్సార్సీపీ నేత లపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతు న్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్రెడ్డి ఎంతో సౌమ్యుడని, వైఎస్ జగన్మోహన్రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆయన్ని అరెస్ట్ చేస్తే జగన్ ను దెబ్బతీయొచ్చు నన్న దురాలోచనతో అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇప్పటి వరకు మద్యం అక్రమ కేసులో అరెస్ట్ చేసిన తమ పార్టీ నేతలపై ఎలాంటి ఆధారాలూ లేవన్నారు.అయినా వారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టడం కూటమి అరాచకపాలనకు నిదర్శనమన్నారు. ఇవన్నీ మంత్రి లోకేశ్ డైరెక్షన్లో జరుగుతున్న అక్రమ అరెస్ట్ లు అన్నారు. జగనన్న పర్యటనలపై ఎన్ని ఆంక్షలు విధించినా.. ప్రజాప్రభంజనాన్ని కూటమి సర్కారు ఆపలేక పోతోందని పేర్కొన్నారు. అందుకే కుట్రపూరితంగా బలహీనపర్చాలని చూస్తోందని విమర్శించారు. కూటమిపై ప్రజా తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు తమ పార్టీ నేతలె వరూ భయపడరని స్పష్టం చేశారు. అరెస్టయిన నేతలందరూ కడిగిన ముత్యాల్లా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి చేతివాటం కట్టించుకున్న డబ్బులు ఇవ్వకపోవడంతో ఎస్పీకి ఫిర్యాదు చేస్తాను అనడంతో డబ్బులు ఇచ్చిన వ్యాపారి



**కావలి పెన్ పవర్ జూలై 20**

కావలి పట్టణంలో ప్రముఖ రాజకీయ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి తక్కువ సమయంలో ఇలాంటి మోసాలకు ఒడిగట్టి కోట్ల రూపాయల ఆక్రమా అర్జించిన విషయం కావలి పట్టణ మరియు నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో అందరికీ తెలిసిన విషయమే. కావలి పట్టణంలో ఆర్యవైశ్యులైన తండ్రి, కొడుకుల దగ్గర ప్లాట్లకు అడ్వాన్స్ అని 10 లక్షల రూపాయలు తీసుకున్నారు. అనంతరం ఆ ప్లాట్లు మోసకరమై అయినవి అని తెలుసుకొని గ్రహించి విషయం ఆ రియల్టర్ దగ్గరకు వెళ్లి అడిగినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్పి పంపించడం జరిగింది. అయితే వాళ్లు విసిగి వేసారి చివరకు సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేస్తామని అనడంతో తిరిగి వారి 10 లక్షలు ఇచ్చినట్లు సమాచారం.కావలి పట్టడం మరియు నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో ఎవరైనా ఇలాంటి మోసాలు కి పాల్పడి డబ్బులు ఇవ్వకపోతే ఉన్నత అధికారులకు సమాచారం అందించి ఫిర్యాదులు చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశాలు పంపినట్లు సమాచారం. పంపించినట్లు కావలి పట్టణ ప్రజలు పలు కోడలి ప్రాంతాల్లో చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనప్పటికీ బాధితులు అయితే పోలీసు ఉన్నత అధికారులు సంప్రదిస్తే న్యాయం జరుగుతుందని ప్రజలు, ప్రతిపక్షాలు ఒకరితో ఒకరు చర్చించుకోవడం విశేషం.

# నాయుడుపేటకు ప్రభుత్వాసుపత్రులో డయాలసిస్ సౌకర్యం కల్పించండి -లాయర్ పార్థసారధి రెడ్డి

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 20**


నాయుడుపేటకు చుట్టుపక్కల మండలాల్లో ఉన్న సుమారు 700 పైగా డయాలసిస్ పేషెంట్ల దూరప్రాంతాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ అవసరం లేకుండా నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ (రక్త మార్పిడి)సౌకర్యం కల్పించాలని వైద్య ఆరోగ్య మరియు కుటుంబ శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ కు లేఖ రాసినట్లు నాయుడుపేట మాజీ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లాయర్ వెందోటి.పార్థసారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఈ లేఖకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో లక్ష మందికి పైగా జనాభా ఉన్నారని వీరే కాకుండా చుట్టుపక్కల కంపెనీలలో పని చేసేందుకు చుట్టుపక్కల పల్లె నుంచి సుదూర ప్రాంతాల నుంచి వచ్చినవారు 40 వేలకు పైగా ఉన్నారని వీరందరి



సౌకర్యార్థం ఈ మధ్యనే నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచారని కానీ అందులో డయాలసిస్ సంబంధించిన విభాగం లేకపోవడంతో వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.

నాయుడుపేట చుట్టుపక్కల మండలాలైన ఓజీలి,చిట్టమూరు, దొరవారిసత్రం, పెళ్లకూరు, సూళ్లూరుపేట,తడ మండలాల నుంచి నెల్లూరు, తిరుపతి,చెన్నై లకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లలకు పైగా వెళ్ళవలసిన పరిస్థితి ఉందని పేదవాళ్లకు దీని భరించే స్తోమత లేక చెప్పరా అని అగసాట్లు పడుతున్నారని ఒక్కో మండలంలో సగటున 30 నుంచి 60 మంది వరకు బాధితులు ఉన్నారని నాయుడుపేట వీటన్నిటికీ కేంద్ర ప్రాంతమని ప్రజల సమస్యలను రోగుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని వారిపై దయతో నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో చెరువులో తేలిన యువకుని శవం



**పలమనేరు పెన్ పవర్ జులై 20**

గంగవరం మండల కేంద్రంలోని సాయిగార్డెన్ సిటీ వెనుక నున్న కొత్తకుంట చెరువులో ఆదివారం అనుమానాస్పద స్థితిలో యువకుని శవం బయటపడింది.స్థానికుల సమాచారం మేరకు ..గంగవరం గ్రామానికి చెందిన యువకుడు సుధాకర్ మూడు రోజుల క్రితం గంగవరం ఫ్లై ఓవర్ వద్ద జరిగిన ఓ విందులో పాల్గొన్న అనంతరం తన ద్విచక్రవాహనంపై ఇక్కడకు వచ్చి అదృశ్యమైనట్లు ప్రాథమిక సమాచారం. చెరువు గట్టుపై యువకుని పాదరక్షలు, ద్విచక్ర వాహనం ఉండడంతో యువకుడు సుధాకర్ దేనని తెలుస్తోంది.కాగా యువకుని మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## షటిల్ బ్యాట్మెంటన్ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన గూడూరు చిన్నారులు




**గూడూరు, పెన్ పవర్, జూలై 20:**

గూడూరు రోషన్ అకాడమీ క్రీడాకారులు నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటారు.అండర్ 13,15,19 విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు.అండర్ 17 బాయ్స్ డబుల్స్ విభాగంలో షాహిద్,టోనీ విన్నర్స్ గా నిలిచారు.

అలాగే అండర్ 15 బాయ్స్ డబుల్ విభాగంలో షోయబ్,సూర్య విన్నర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా రోషన్ అకాడమీ వ్యవస్థాపకుడు కోచ్ హర్షవర్ధన్ మాట్లాడుతూ తమ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు జిల్లా స్థాయి లో విజేతలు గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా స్థాయిలో రాణించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.

# గూడూరు లో ఆగస్టు 31న టీచర్స్ క్రికెట్ లీగ్

**గూడూరు,పెన్ పవర్,జూలై 20:**

గూడూరు లోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 6వ టీచర్స్ క్రికెట్ లీగ్ (టిసిఎల్ )-2025 టోర్నమెంట్ సన్నాహక సమావేశం, నేడు ఉదయం ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో జరిగింది. సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ అధ్యక్షతన, వివిధ జట్ల ప్రతినిధులు పాల్గొని, టోర్నమెంట్ నిర్వహణపై కీలక అంశాలు చర్చించారు. టోర్నమెంట్ తేదీలు 31-08-2025 నుండి 02-09-2025 వరకు నిర్ణయించారు. జట్లు తమ 15 మంది సభ్యుల జాబితా, టీ-షర్ట్ సైజులు 27-07-2025లోపు సమర్పించాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పీడీ కరీముల్లా, జట్ల ప్రతినిధులు మురళి సింగ్, బాబర్, రఫీ, బాలాజీ రాజు, చెంచు కృష్ణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత వైయస్సార్సీపి యువత ఆధ్వర్యంలో....



**సీతారాంపురం పెన్ పవర్డజూలై 20**

సీతారాంపురం గ్రామానికి సుపరిచితుడైన బస్టాండ్ సెంటర్లో బార్బర్ షాప్ నిర్వాహకుడు సుబ్రహ్మణ్యం (ఒక్కా) అనారోగ్యానికి గురై కంటి చూపు కోల్పోవడంతో తన వృత్తికి దూరమై ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా ఇది గమనించిన వైఎస్ఆర్సిపి యువత ఆదివారం పరామర్శించడానికి వెళ్లి అతనికి 36వేల నగదు అందజేశారు సుబ్రహ్మణ్యం (ఒక్కా) త్వరగా కోలుకోవాలని వారందరూ ఆకాంక్షించారు. ఈ విధంగా జరగడం ఎంతో బాధాకరంగా ఉందని మండల వైయస్సార్సీపీ యువత ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీతారాంపురంమండలమాజీ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య. యూత్ మండల అధ్యక్షుడు కనుమర్లపూడి పవన్ కుమార్ మరియు నాయకులు ఆరేళ్ల కాశి . ఈగల రఘు. అహ్మద్ బాబు.. తన సన్నిహితులు అందరూ పాల్గొన్నారు.

# పోలీస్ డ్రోన్ కెమెరాకు చిక్కిన పేకాట స్థావరం

## పారిపోతున్న పేకాట రాయుళ్లను డ్రోన్ ద్వారా వెంబడించి పట్టుకున్న ఇంకొల్లు పోలీసులు

## 10 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

## రూ.12100/- నగదు, 9 సెల్ ఫోన్ లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్





**ఇంకొల్లు,పెన్ పవర్,జూలై 20**

అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. పేకాట, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలను డ్రోన్ లను వినియోగించి గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇంకొల్లు ఎస్ఐ సురేష్ ఆదివారం డ్రోన్ లను వినియోగించి ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగవరం గ్రామ పొలాలలో కొందరు పేకాట ఆడుతున్నారని గుర్తించారు. అంతట తన సిబ్బందితో ఎస్ఐ వేగంగా ఆ ప్రదేశానికి చేరుకుంటుండగా, పోలీసులరాకను పసిగట్టిన పేకాట రాయుళ్ళు అక్కడ నుండి తలో దిక్కున పారిపోవడం ప్రారంభించారు. పారిపోతున్న వారు ఎటు వెళుతున్నారో డ్రోన్ సహాయంతో గుర్తించిన ఎస్ఐ వారి సిబ్బంది ద్వారా వెమ్మడించి అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.12100/- నగదు, 9 సెల్ ఫోన్ లు సీజ్ చేసినారు. పేకాట స్థావరం వద్ద ఉన్న 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అధ్యక్షులుగా తుమ్మూరు శ్రీనివాసరెడ్డి నియామకం



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 20**

పల్నాడు జిల్లా నరసరావుపేట నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్యామల జై కోటిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డికి పల్నాడు జిల్లా చైర్మన్గా నియమించినట్లు నియామక పత్రాన్ని శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన పల్నాడు జిల్లాలో పౌర హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, త్వరలో మండలాలలో కమిటీ కన్వీనర్లుగా కులాల, మతాలు అతీతంగా ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి బాధ్యతలు అప్పజెప్పినందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 21వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు**



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:**

ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారిల కె. చంద్రశేఖర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు డిఆర్ఓ తెలిపారు ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని డిఆర్ఓ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా డిఆర్ఓ కోరారు.

## బాపట్ల 20వ వార్డు భీమావారి పాలెం లో వేగంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**బీజేపీ బాపట్ల పట్టణ మాజీ అధ్యక్షులు మామిడి రమేష్ కు కరపత్రం అందజేస్తున్న సాధికార కమిటీ సభ్యులు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 20**

కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొని అభివృద్ధిలో మేమున్నామంటూ గడపగడపకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశానుసారం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు బాపట్ల 20వ వార్డు భీమవారిపాలెంలో తెలుగుదేశం పార్టీ సాధికారక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వార్డు సమస్యలను తెలుసుకుంటూ సమస్యలపై తక్షణం స్పందిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం దిగ్విజయంగా నడుపుతున్న సాధికారిక కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు దేగల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు (మల్లి), పాల్గొన్నారు.



## పెడన టౌన్ 4వ వార్డ్ లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్



**మచిలీపట్నం ( పెన్ పవర్) జులై 20**

గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాఅని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించి, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.



## పదిమందికి మేలు చేసే వ్యక్తి ఉప్పాల రాము...

**ఉన్నతమైన విలువలతో కూడిన రాజకీయాలు చేయటం ఉప్పాల రాము నైజం: తుమ్మ శ్రీనివాసరావు...**




**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 20:**

రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా రౌడి రాజకీయం, గ్రూపు రాజకీయం, చిల్లర రాజకీయం చేసిన చరిత్ర ఉప్పాల వంశంలోనే లేదు. ఉప్పాల రామ్ ప్రసాద్ దగ్గర నుంచి ఇప్పుడు ఉప్పాల హారిక వరకు ఇటువంటి చరిత్రే లేదు.. రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉన్నా కూడా ఏ నాడు మాట తప్పకుండా సంస్కారవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. ఉప్పాల రాము మాట ఇచ్చారు అంటే ఆ పని అయ్యే వరకు పేద ప్రజలకు న్యాయం చేకూర్చే వరకు అలుపు ఎరుగని నేత ఉప్పాల రాము. వాళ్ళు సంపాదించినది పది మందికి పెట్టారు.. పది మంది వాళ్ల దగ్గర నుంచి దోచుకున్నారు కానీ వాళ్ళు ఏ నాడు ఒక రూపాయి కూడా ఒకరి దగ్గర తిన్నా దాఖలాలు లేవు. అటువంటి వ్యక్తులు మీద దాడి చెయ్యటం అనేది అత్యంత దౌర్భాగ్యమైన చర్య దీనిని పార్టీలకు అతీతంగా కండించాలి... ఉప్పాల కుటుంబం మీద దాడి చేయటం అనేది అత్యంత నీచమైన చర్య... ఉప్పాల వాళ్ళు పార్టీలో ఉన్నా.., వ్యక్తిగతం గా వాళ్ళు ఏంటో ఈ జిల్లాలో అందరికీ తెలుసు. మరి అలాంటి హారిక గారి మీద దాడి చెయ్యటం అంటే నిజంగా స్వామ్యంగా రాజకీయాలు చేసే వాళ్లను రాజకీయాల నుంచి దూరం చెయ్యటమే అవుతుంది. ఇటువంటి చర్యలని ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు, రాజకీయాలకు అతీతంగా నాయకులు ఖండించాలి. అప్పుడే నిజంగా నిజాయితీగా రాజకీయాలు చేసేవాళ్లకు ఏమన్నా అయితే ప్రజలు తిరగబడతారు అనే ఒక భయం ఉంటుంది.. లేదు రాజకీయాలు రాజకీయాలే ఎవరిమీదైనా దాడులు చేస్తాం మంచి మానవత్వం మాకు ఉండదు అంటే దానికి కూడా సిద్ధమే.. దాడికి ప్రతిదాడి ఉంటది.. మంచితనం ,చాతకానితనం అనుకోకూడదు.. ఉప్పల కుటుంబం కోసం జగనన్న కోసం ఎంతవరకైనా నిలబడతాం.. పెడన నియోజకవర్గంలో ఉప్పాల రాము కుటుంబం కోసం ముందే ఉంటామని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు కృష్ణాజిల్లా పెడన.

## 23న మండల సర్వసభ్య సమావేశం..

**ఎంపీడీవో అప్పాజీ....**



**సీతారాంపురం పెన్ పవర్ జూలై 21**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న ఉదయం 10:30 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగునట్లు ఇన్చార్జి ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందరు హాజరుకావాలని కోరారు.

## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమర్తి జస్టిస్ రవినాథ్ తిలరి



**తిరుమల, పెన్ పవర్ జూలై 21**

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఐఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో జస్టిస్ రవినాథ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'ఆపరేషన్ సిందూర్' పై చర్చ విషయంలో హస్తిన నుంచి కీలక అప్ డేట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్, భారత్ – పాక్ కాల్పుల విరమణ, దీనిపై ట్రంప్ చేస్తోన్న వ్యాఖ్యలు, ఈ యుద్ధంలో భారత్ కు ఏమైనా నష్టం జరిగిందా, మొదలైన విషయాలపై పార్లమెంటులో చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. దీనిపై పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలనే డిమాండ్ చేశాయి. ఈ సమయంలో హస్తిన నుంచి కీలక అప్ డేట్ వచ్చింది.అవును... ఈ నెల 21 (సోమవారం) నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా పలు కీలక అంశాలపై చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్రం ఏ అంశం నుండి దూరంగా ఉండదని, సభను సజావుగా నడపడానికి కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ రోజు కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉభయ సభల్లోని నేతలతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమావేశమయ్యారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. ఇక్కడ.. పహల్గాం ఉగ్రదాడి, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు, బిహార్ లో ఓటర్ల జాబితా వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి.ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ రిజిజు.. పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామని అన్నారు. అయితే... సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు.ఇదే సమయంలో... ఈ వర్షాకాల సమావేశాల్లో 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చల సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తుందని అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో 51 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి, 54 మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో... ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు రిజుజు.అదేవిధంగా... జస్టిస్ యశ్వంత్ వర్మ అంశంపైనా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ 100 మందికి పైగా ఎంపీలు సంతకం చేశారని, దీనిని ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకురావాలని యోచిస్తోందని తెలిపారు.

# ఇండియాలో గుజరాతీ బిలియనీర్లదే ఆధిపత్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశ బిలియనీర్లలో గుజరాతీ వ్యాపారవేత్తల ఆధిపత్యం చర్చనీయాంశంగా మారింది. దేశ జనాభాలో కేవలం 5% మాత్రమే ఉన్న గుజరాతీలు, భారత బిలియనీర్లలో సగానికి పైగా వాటాను కలిగి ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇది గుజరాతీ సమాజం యొక్క ఆర్థిక దృక్పథం, వారి తిరుగులేని పారిశ్రామిక శక్తికి నిదర్శనం. ధీరూభాయ్ అంబానీ వంటి దిగ్గజాల నుండి గౌతమ్ అదానీ వంటి అంతర్జాతీయ సంస్థల అధినేతల వరకు, గుజరాతీ వ్యాపారవేత్తలు భారత ఆర్థిక రంగాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

**వ్యాపార సంస్కృతి: గుజరాతీ జీవన విధానంలో అంతర్భాగం**

గుజరాత్ ఎప్పటినుంచో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఇక్కడి స్థానిక వ్యాపార సంప్రదాయాలు, కుటుంబ వ్యాపారాలపై గల లోతైన అవగాహన, వాటిని వృద్ధి చేయడంలో చూపిన దక్షత గుజరాతీలను ధైర్యవంతులైన, నష్టాలను భరించగల పారిశ్రామికవేత్తలుగా మార్చింది. వారి రక్తంలోనే వ్యాపారం జీర్ణించుకుపోయిందంటే అతిశయోక్తి కాదు. చిన్నప్పటి నుండే వ్యాపార మెళకువలను నేర్చుకోవడం, కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకోవడం వారి విజయానికి ప్రధాన కారణాలు.

**అంతర్జాతీయంగా విస్తరించిన వ్యాపార సామర్థ్యం**

గుజరాతీల వ్యాపార సామర్థ్యం దేశీయ మార్కెట్లకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా వలస వెళ్ళిన భారతీయులతో పాటు, గుజరాతీ వ్యాపార సంస్థలు అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాల్లో తమదైన ముద్ర వేశాయి. వజ్రాల వ్యాపారం నుండి జౌళి పరిశ్రమ వరకు, ఫార్మా రంగం నుండి మౌలిక సదుపాయాల వరకు, గుజరాతీలు తమ వ్యాపార విస్తరణను ప్రపంచవ్యాప్తంగా కొనసాగించారు. ఇది వారి దూరదృష్టికి, ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకునే నైపుణ్యానికి నిదర్శనం.

**రాజకీయ అనుసంధానం: వృద్ధికి అదనపు బలం**

గుజరాత్‌కు చెందిన ప్రముఖ నేత, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాపార వర్గాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తున్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఈ అనుబంధాలు కొనసాగుతున్నాయి. ప్రధాని అయిన తర్వాత అవి మరింత బలోపేతం అయ్యాయి. ఈ సంబంధాలు గుజరాతీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర రాజకీయ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాన్ని కల్పించాయి. వ్యాపార అనుకూల విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం గుజరాతీ పారిశ్రామికవేత్తల విస్తరణను మరింత వేగవంతం చేశాయి.

**గుజరాతీ విజయ రహస్యం: బహుముఖీన ప్రజ్ఞ**

గుజరాతీల విజయాన్ని ఒకే కారకానికి ఆపాదించడం సరైంది కాదు. వారి లోతైన వ్యాపార విజ్ఞానం, కుటుంబ అనుసంధానం, రాజకీయ పరిచయాలు, అంతర్జాతీయ దృష్టికోణం – ఇవన్నీ కలిసి ఒక బలమైన పునాదిని ఏర్పరచాయి. వారిలోని పట్టుదల, రిస్కులను స్వీకరించే తత్వం, కష్టపడే స్వభావం, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకునే సత్తా వారిని విజయ శిఖరాలకు చేర్చాయి.

ఈ ఆధిక్యం దేశానికి ఒక ఆదర్శంగా మారుతోంది. వాణిజ్యపరంగా ఎదగాలనుకునే యువతకు గుజరాతీ వ్యాపారవేత్తలు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. భారత బిలియనీర్లలో గుజరాతీల ప్రాధాన్యత కేవలం గణాంకం మాత్రమే కాదు. అది శ్రమ, సాహసం, వ్యూహాత్మక ఆలోచనల ఫలితం. భారత ఆర్థిక రంగాన్ని మలుస్తున్న ఈ సామాజిక వర్గం ప్రభావం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# జ్యోతిష్యం : జులై 21న మూడు యోగాలు.. శివకేశవులను పూజించాలి.. ఐశ్వర్యంవృద్ధి..కష్టాల నుంచి విముక్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఆషాఢ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున( జులై 21 ) వృద్ధి యోగం...సర్వార్థ సిద్ధి యోగం.... అమృతసిద్ధి యోగం.. అనే మూడు యోగాలు కలిసి ఏర్పడనున్నాయి. అందుకే ఆ రోజు ( జులై 21) అసాధారణమైనది శక్తివంతమైనది పవిత్రమైనదని పండితులు చెబుతున్నారు. ఆ రోజు ఏ దేవుడిని పూజించాలి.. ఈ యోగాలలో పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం...

జ్యోతిషశాస్త్రం ప్రకారం విశ్వావశునామ సంవత్సరం జులై 21 సోమవారం చాలా ప్రత్యేకమైన రోజు. ఆరోజు తిథి ఆషాఢమాసం కృష్ణపక్షం ఏకాదశి . పురాణాల ప్రకారం కామికా ఏకాదశి చాలా ప్రత్యేకంగా ఉండనుంది. ఇంకా జులై 21వ తేదీన మూడు శుభప్రదమైన, అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కామిక ఏకాదశి సోమవారం నాడు మూడు అరుదైన యోగాలు ఏర్పడినప్పుడు పరమేశ్వరుడిని పూజించాలని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ ఏడాది ( 2025) కామిక ఏకాదశి సోమవారం రోజు వృద్ధి యోగంతో పాటు అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం మూడూ ఉన్నాయి. ఆరోజున పరమేశ్వరుడిని పూజిస్తే ఆర్థిక శ్రేయస్సు, ఐశర్య వృద్ధి కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం వృద్ధి యోగం శుభ కార్యాలకు చాలా అనుకూలంగా ఉంటుందట. ఈ యోగంలో చేసే పనులకు ఎలాంటి ఆటంకం ఉండదని పురాణాల ద్వారా తెలుస్తుంది.

సర్వార్థ సిద్ధి యోగంలో పరమేశ్వరుడిని కోరిన కోరికలు నెరవేరడానికి, పనిలో విజయం చేకూరడానికి శుభ యోగంగా భావిస్తారు. ఈ సమయంలో ప్రారంభించిన ఏ శుభ కార్యానికైనా అడ్డంకులు ఉండవు. విజయనానికి మార్గం సుగమమవుతుంది.

అమృత సిద్ధి యోగం.. అత్యంత పవిత్రమైనది... శక్తివంతమైనది. ఈ యోగంలో ఉన్నప్పుడు చేసే పనులు శుభ ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో చేసే పూజలు వ్యక్తికి దీర్ఘాయువు, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగజేస్తాయని నమ్మకం.



ఇక ఈ ఏడాది ( 2025) ఆషాడ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున వృద్ధి యోగం, అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం 3 యోగాలు కలిసి ఏర్పడటం వలన ఈరోజు చాలా శక్తివంతమైనదిగా, పవిత్రమైనదిగా భావిస్తారు. పూజలు, దోష పరిహారాలు చేస్తారు. ఈరోజు దోష పరిహారాలు పాటించడం వల్ల రెట్టింపు ఫలితాలు ఉంటాయని నమ్ముతారు.

**శివుడిని ఎలా పూజించాలి..**

బ్రహ్మముహూర్తంలో నిద్రలేచి కాలకృత్యాల అనంతరం.. పరమేశ్వరునికి అభిషేకం చేయాలి.

బిల్వ పత్రం, ఉమ్మెత్త, జమ్మి పత్రాలను వంటివి సమర్పించడం మంచిది.

ఓం నమః శివాయ అనే మంత్రాన్ని వీలైనన్ని ఎక్కువ సార్లు జపం చేయాలి.

శివ చాలీసా, రుద్రాష్టకం, మహామృత్యుంజయ మంత్రం పఠించడం విశేషమైన ఫలితాలను ఇస్తుంది.

దానధర్మాలు చేయడం వల్ల గ్రహ దోషాలు, ప్రతికూలతలు తొలగిపోతాయని చెబుతారు.

ఇక ఆ రోజు ఏకాదశి కాబట్టి లక్ష్మీనారాయణులను కూడా పూజించాలి

కామికా ఏకాదశి రోజున సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి తలస్నానం చేయాలి.

ఉతికిన బట్టలు వేసుకుని, ఇంట్లో పూజా గదిని శుభ్రమైన నీటితో శుభ్రం చేయాలి.

ఒక ఎర్రని వస్త్రంపై బియ్యంపై విష్ణుమూర్తి ఫోటో లేదా విగ్రహాన్ని ప్రతిష్టించాలి.

శ్రీహరికి పువ్వులు, తులసిదళాలను సమర్పించాలి.

పంచామృతం... గంగాజలంతో స్వామివారికి అభిషేకం చేయాలి.

స్వామికి పసుపు, చందనం, పసుపు రంగు పువ్వులు సమర్పించాలి.

ఆవు నెయ్యితో దీపారాధన చేసి, కామికా ఏకాదశి వ్రతం కథ, మంత్రాలను చదవాలి.

చివరగా హారతి ఇచ్చి పూజను ముగించాలి.

ఈరోజంతా ఉపవాసం ఉండాలి. మరుసటిరోజు ఉపవాసాన్ని విరమించాలి.

ద్వాదశి రోజు బ్రాహ్మణుడికి దక్షిణ.. స్వయంపాకం ఇవ్వాలి. ఆ తరువాతే ఉపవాస దీక్షను విరమించాలి.

కామిక ఏకాదశి రోజున శ్రీహరిని పూజించడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారని, వారి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. పూర్వీకుల ఆశీస్సులు పొందిన వ్యక్తి జీవితంలో సంపద, ఆనందం, శ్రేయస్సు కచ్చితంగా పొందుతారు. ఈ పవిత్రమైన రోజున పసుపు రంగు వస్తువులను దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే ఈరోజున మీ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి.

# తెలంగాణలో 4 రోజులు కుండపోత వానలు.. సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు జోరందుకున్నాయి. తొలకరి తర్వాత కొన్నాళ్లు మొహం చాటేసిన వానలు.. కాస్త ఆలస్యంగానైనా భారీగా కురుస్తున్నాయి. మొలిచిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్న సమయంలో ఎట్టకేలకు వానలు కురుస్తున్నాయి. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వానలు.. మరో నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. ఈరోజు( ఆదివారం జులై 20) భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రేపు ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇవాళ పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ జారీ చేశారు.ఇక హైదరాబాద్ లోతేలికపాటి నుంచి మోస్తారు వర్షాలకు ఛాన్స్ ఉందని సూచించారు.

**(సోమవారం జులై 21) ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్:**



ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, కామారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపుల కారణంగా అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు అధికారులు. చేపల వేటకు వెళ్లేవాళ్లు.. రైతులు వర్షం వచ్చేముందే ఇళ్లకు చేరడం మంచిదని సూచించారు.

# రేవంత్ సంచలనం : తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల జీతం కట్!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన విలక్షణమైన శైలితో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆయన తీసుకున్న నిర్ణయం కేవలం సామాజికంగా స్ఫూర్తిదాయకంగా ఉండటమే కాకుండా ఎంతోమంది హృదయాలను హత్తుకుంది. తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సీఎం, వారి జీతాల్లో కోత విధించేందుకు సంసిద్ధులయ్యారు.

**నిర్ణయం వెనుక ఉద్దేశ్యం**

"తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా, అది క్షమించరాని తప్పు," అని రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. కుటుంబ విలువలను, సామాజిక నైతికతను పరిరక్షించడంలో ప్రభుత్వమే ముందుండి నడవాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది.

**జీతం నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలోకి..**

ఈ విప్లవాత్మక నిర్ణయం ప్రకారం.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జీతం నుంచి నిర్దిష్ట శాతాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితేనే ఈ చర్యలు తీసుకుంటారు. ఈ విధానం చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన కొత్త నిబంధనలను, విధివిధానాలను రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**వృద్ధుల హక్కులకు బలం**

ఈ చర్య సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టిని స్పష్టంగా తెలియజేస్తుంది. ఎన్నో కుటుంబాల్లో



వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నిర్లక్ష్యానికి, అనాదరణకు గురవుతున్నారు. ఇటువంటి సున్నితమైన అంశంపై ప్రభుత్వమే మొదటి అడుగు వేయడం, సమాజంలో ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి సంకేతంగా మారుతోంది. ఇది వృద్ధుల హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతను చాటి చెబుతోంది.

**ప్రజల నుండి అద్భుత స్పందన**

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది నెటిజన్లు ఇది ఎంతో అవసరమైన, సమయోచితమైన చర్యగా అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి నిర్ణయాలే మన కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని కాపాడతాయి," అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ బోల్డ్ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రులకు గొప్ప అండగా నిలుస్తుంది. ఇది తల్లిదండ్రుల పట్ల బాధ్యతను, గౌరవాన్ని నొక్కి చెబుతూ తెలంగాణను సామాజికంగా మరింత ప్రగతిపథంలో నడిపించే దిశగా సాగుతుంది. ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

# అక్కడ రద్దు.. మరి ఆ రెండు టోర్నీల్లోనూ భారత్ - పాక్ పోరు పరిస్థితేంటి?



హైదరాబాద్ పెన్ పవర్: పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పట్ల బీసీసీఐ మరింత కఠిన వైఖరిని అవలంభిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఇరు జట్లు ఆడాయి. పహల్గాం దాడి అనంతరం పాక్‌తో ఏ వేదికపైనా ఆడేది లేదని బీసీసీఐ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మాజీ క్రికెటర్లు కూడా దాయాదితో ఎలాంటి సంబంధాలు వద్దని గట్టిగా చెప్పారు. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లోనూ భారత్ - పాక్ మ్యాచ్ రద్దు అయిన సంగతి తెలిసిందే. శిఖర్ ధావన్, హర్భజన్, యువరాజ్ సింగ్.. ఇలా మాజీలు ఆ దేశంతో ఆడబోమని తెగేసి చెప్పడంతో నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రభావం కేవలం ఇదొక్క టోర్నీ మీదే కాకుండా.. భవిష్యత్తులోనూ కొనసాగే అవకాశం లేకపోలేదు.

**ముందుంది ఆసియా కప్**

ఇప్పటికే ఆసియా కప్ నిర్వహణ కోసం ఓ వైపు ఏసీసీ మీటింగ్ పెట్టాలని చూస్తోంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా దీనికి వేదిక. అయితే, ఈ సమావేశానికి మేం వచ్చేది లేదని.. వేదిక మార్చాలని ఇప్పటికే బీసీసీఐ స్పష్టం చేసింది. ఏసీసీ అధ్యక్షుడు మోసిన్ నక్వీ పాక్ మంత్రిగానూ ఉన్నారు. వేదిక మార్పుపై ఆయన సానుకూలంగా లేరు. దీంతో ఆసియా కప్ నిర్వహణ కూడా కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దాయాదితో ఏ దశలోనూ ఆడే అవకాశం లేదని చెబుతున్న క్రమంలో ఆసియా కప్ నుంచి భారత్ వైదొలగడం లేదా పాక్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. టీమ్ఇండియా లేకుండా టోర్నీ నిర్వహణకు మిగతా బోర్డులు ముందుకు రావు. ఆర్థికంగానూ నష్టాలు ఉంటాయని వాటి భయం.

ఐసీసీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. గత ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలోనూ పాకిస్థాన్‌కు భారత్ వెళ్లని సంగతి తెలిసిందే. అప్పుడు దుబాయ్‌లోనే టీమ్ఇండియా మ్యాచ్‌లను ఆడింది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేనే పాల్గొంటామని బీసీసీఐ స్పష్టం చేసింది.

**వచ్చే ఏడాది పొట్టి కప్..**

కేవలం ఆసియాకప్ మాత్రమే కాకుండా.. మరో భారీ టోర్నీ ముందుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టీమ్ఇండియా బరిలోకి దిగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ హైలైట్ అనడంలో సందేహం లేదు.

మరోవైపు కేంద్ర క్రీడల మంత్రి మాత్రం 'అంతర్జాతీయ వేదికలపై పాక్‌తో భారత్ ఆడటంలో తమకు ఎలాంటి సమస్య లేదు' అని వ్యాఖ్యానించడం గమనార్హం. హాకీ ఆసియా కప్, జూనియర్ వరల్డ్ కప్ కోసం పాక్ క్రీడాకారులకు వీసా మంజూరు చేయడంపై సానుకూలంగా స్పందిస్తామని చెప్పారు. మరి అప్పటికైనా ఇరుదేశాల మధ్య పరిస్థితులు సద్దుమణిగితేనే ప్రపంచ కప్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. లేకపోతే ఆ మెగా టోర్నీలోనూ భారత్ - పాక్ మ్యాచ్ లేనట్లే.

# భారత్‌కు బిగ్ షాక్.. నాలుగో టెస్ట్‌కు స్టార్ బౌలర్ ఆకాష్ దీప్ దూరం..!



హైదరాబాద్ పెన్ పవర్: బ్రిటన్: ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో 1–2 తేడాతో వెనకబడి ఉన్న టీమిండియాను గాయాలు వెంటాడుతున్నాయి. సిరీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన నాలుగో టెస్ట్‌కు ముందు ఆటగాళ్లు వరుసగా గాయపడటం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే నెట్ ప్రాక్టీసులో గాయపడి బౌలర్ అర్షదీప్ సింగ్ జట్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో అన్షుల్ కాంబోజ్?ను బ్యాకప్ ప్లేయర్?గా టీములోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగానే.. మరో స్టార్ బౌలర్ ఆకాష్ దీప్ గాయపడ్డట్లు తెలుస్తోంది. ఆకాష్ దీప్ గజ్జల్లో నొప్పితో బాధపడుతున్నట్లు జాతీయ వార్త సంస్థ పీటీఐ నివేదించింది. నాలుగో టెస్టుకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఆ లోపు ఆకాష్ దీప్ కోలుకోకపోతే అతడు నాలుగో టెస్టుకు దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొంది. బుమ్రా స్థానంలో ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో బరిలోకి దిగిన ఆకాష్ దీప్ దుమ్మురేపాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఏకంగా పది వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మాత్రం అంచనాల మేర రాణించలేదు. రెండు ఇన్నింగ్స్‌లో కేవలం ఒక వికెట్ మాత్రమే పడగొట్టి నిరాశపర్చాడు. గిల్ సేనకు డూ ఆర్ డై లాంటి నాలుగో టెస్టుకు ముందు ఆకాష్ దీప్ గాయపడటం జట్టు బౌలింగ్ కూర్పు ఇబ్బందిగా మారింది. కాగా, ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో భారత్ 1–2 తేడాతో వెనుకబడి ఉంది. తొలి టెస్టులో అతిథ్య ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టులో టీమిండియా విజయం సాధించి తొలి ఓటమికి రివేంజ్ తీర్చుకుంది. లార్డ్స్?లో జరిగిన మూడో టెస్టులో విజయంతో కంబ్యాక్ ఇచ్చిన ఇంగ్లాండ్ 1–2 తేడాతో సిరీస్?లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 2025, జూలై 23న మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గో టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్.. మాంచెస్టర్?లో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ ఉవ్విళ్లురుతున్నాయి.

# మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు.. భారీ రికార్డులపై కన్నేసిన పంత్, శుభ్‌మన్ గిల్



హైదరాబాద్ పెన్ పవర్: భారత వికెట్‌కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు అతడు మూడు మ్యాచ్‌ల్లో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ పంత్ రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. జులై 23 నుంచి మాంచెస్టర్‌లో ప్రారంభం కానున్న నాలుగో టెస్టులో వీరేంద్ర సెహ్వాగ్ (%ఎఱతీవఅనవతీ వాపప్త్రుఘ్నస్త్ర%) నెలకొల్పిన భారీ రికార్డును పంత్ బ్రేక్ చేసే అవకాశముంది. ఈ యువ వికెట్‌కీపర్ బ్యాటర్ మరో 3 సిక్సర్లు బాదితే సెహ్వాగ్‌ను అధిగమించి టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ జాబితాలో సెహ్వాగ్ (90 సిక్స్‌లు, 178 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా రిషభ్ పంత్ (88 సిక్స్‌లు, 81 ఇన్నింగ్స్‌ల్లో), రోహిత్ శర్మ (88 సిక్స్‌లు, 116 ఇన్నింగ్స్‌లు) సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. పంత్ ఫామ్‌ను చూస్తుంటే మాంచెస్టర్ టెస్టులోనే ఈ రికార్డును బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

**గిల్ మరో 25 పరుగులు చేస్తే**

భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఓ రికార్డుకు అతి చేరువలో ఉన్నాడు. అతను మరో 25 పరుగులు చేస్తే ఇంగ్లాండ్ గడ్డపై ఒక ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ ఘనత పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ యూసుఫ్ పేరిట ఉంది. అతను 2006లో ఇంగ్లాండ్‌తో నాలుగు టెస్టుల్లో 631 పరుగులు చేశాడు. టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే 607 రన్స్ రాబట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గిల్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) బాదిన సంగతి తెలిసిందే.

**ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్లు**

మహ్మద్ యూసుఫ్ (పాకిస్థాన్) – 4 మ్యాచ్‌ల్లో 631 పరుగులు (2006)
శుభ్‌మన్ గిల్ (భారత్) – 3 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2025లి)
రాహుల్ ద్రవిడ్ (భారత్) – 4 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2002)
విరాట్ కోహ్లీ (భారత్) – 5 మ్యాచ్‌ల్లో 593 పరుగులు (2018)
సునీల్ గావస్కర్ (భారత్) – 5 మ్యాచ్‌ల్లో 488 పరుగులు (1992)




ది పీకాక్ మ్యాగజైన్ కోసం పింక్ లెహెంగాలో రాయల్టీని ప్రదర్శించిన శ్రద్ధా కపూర్

# హీరోయిన్స్ నందు జాన్వీ కపూర్ వేరయ్యా...!



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే ఉంది. గత ఆరు.. ఏడు ఏళ్లుగా జాన్వీ కపూర్ సినిమాలు చేస్తూనే ఉంది. కానీ ఇప్పటి వరకు అక్కడ హిట్ పడలేదు. నటిగా మంచి మార్కులు దక్కించుకుంటుంది, అందంతో కవ్విస్తుంది, ఆకర్షిస్తుంది. దాంతో జాన్వీ కపూర్‌కి వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈమె హిందీ ప్రేక్షకుల ముందుకు హెూమ్బౌండ్ సినిమాతో వెళ్లింది. ఆ సినిమా సైతం జాన్వీ కపూర్‌కి మళ్లీ నిరాశను మిగిల్చింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్‌లు అవుతున్నా పారితోషికం విషయంలో తగ్గడం లేదు. పై పెచ్చు సినిమా సినిమాకు పారితోషికం పెంచుతూ వస్తుందట.ప్రస్తుతం హిందీలో రెండు సినిమాలు, తెలుగులో ఒక సినిమాను చేస్తున్న జాన్వీ కపూర్ పారితోషికం గురించి షాకింగ్ వార్తలు ప్రచారం జరుగుతున్నాయి. హిందీ సినిమాలకు నామమాత్రంగా వసూళ్లు చేస్తున్న జాన్వీ కపూర్ టాలీవుడ్ సినిమాలకు మాత్రం షాకింగ్ రేంజ్‌లో డిమాండ్ చేస్తుందట. దేవర సినిమాకు అప్పట్లో రూ. 4.5 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య పారితోషికం తీసుకుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు రామ్ చరణ్‌తో బుచ్చిబాబు దర్శకత్వంలో చేస్తున్న సినిమాలో నటిస్తున్నందుకు అంతకు మించి పారితోషికం అందుకుందట. దేవర సినిమా విడుదలకు ముందే ఆ సినిమా కమిట్ అయింది కాబట్టి సరే పారితోషికం ఎక్కువ డిమాండ్ చేసిందని అనుకోవచ్చు.ఎన్టీఆర్ దేవర సినిమా భారీ ఓపెనింగ్స్ అయితే రాబట్టింది కానీ, సూపర్ హిట్ సినిమాల జాబితాలో నిలువలేదు అనేది వాస్తవం. అంతే కాకుండా ఆ సినిమాలో జాన్వీ కపూర్ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. ఆమె చేసిన చాలా హిందీ సినిమాలతో పోల్చితే దేవర సినిమాలో చేసిన పాత్ర పరిధి చాలా తక్కువగా ఉంది. అయినా కూడా ఆ స్థాయి పారితోషికం ఎలా అందుకుందని చాలా మంది బాలీవుడ్ వర్గాల వారు ముక్కున వేలేసుకున్నారట. జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో చేస్తున్న సినిమాలకు తీసుకుంటున్న పారితోషికం ఆమె గత చిత్రాల ఫలితాలతో పోల్చితే చాలా ఎక్కువే అని చెప్పాలి. ఇక ఆమె తెలుగు సినిమాలకు తీసుకుంటున్న పారితోషికం మరీ ఎక్కువ అనే టాక్ వినిపిస్తుంది.జాన్వీ కపూర్ ప్రస్తుతం చేస్తున్న రామ్ చరణ్, బుచ్చిబాబు సినిమా పారితోషికంను మించి మరో తెలుగు సినిమాకు డిమాండ్ చేసిందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ సినిమాలో నటించేందుకు గాను ఏకంగా రూ. 6.5 కోట్ల నుంచి రూ. 7 కోట్ల మధ్య పారితోషికంను ఆమె డిమాండ్ చేసిందట. దాంతో నిర్మాతలు, మేకర్స్ అవసరమా అనే ఆలోచనలో ఉన్నారు. మంచి సినిమాలు చేయాలి, మంచి పాత్రలు చేయాలి, హిట్ కొట్టాలి అని కాకుండా జాన్వీ కపూర్ సినిమా సినిమాకు పారితోషికం పెంచుకుంటూ పోవాలి అనే ఆలోచన మంచిది కాదని, అది కెరీర్‌ను నాశనం చేస్తుందని సినీ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. తెలుగులోనూ హిందీ సినిమాలకు తీసుకుంటున్నట్లుగా పారితోషికం తీసుకోవడం ఉత్తమం అని చాలా మంది సూచిస్తున్నారు. జాన్వీ మాత్రం తెలుగు, తమిళ సినిమాలు అనగానే పారితోషికంను ఆకాశమే హద్దు అన్నట్లుగా పెంచి చెబుతోంది.



వాణి భోజనం సహజ కాంతిలో మృదువైన తెల్లటి చీరలో మెరుస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com